# విలేఖరులు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా టుడే తెలంగాణ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను. అనుభవం ఆసక్తి గలవారు సంప్రదించండి

**98665 32777**

todaytelangananews6@gmail.com
www.todaytelangananews.com



TO-DAY TELANGANA
Telugu News Paper

# టుడే తెలంగాణ

తెలుగు దినపత్రిక — నిజం మా నైజం


**పంచాంగం - 14 జనవరి 2026 - బుధవారం**

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
ఉత్తరాయణం - హేమంత ఋతువు
పుష్య మాసం - కృష్ణపక్షం
సూర్యోదయం - ఉ. 6:53
సూర్యాస్తమయం - సా. 5:57
తిథి - ఏకాదశి సా. 5:51 వరకు
తరువాత ద్వాదశి
సంస్కృత వారం - సౌమ్య వాసరః
నక్షత్రం - అనురాధ రా. 2:560 వరకు
తరువాత జ్యేష్ఠ
యోగం - గండ రా. 7:50 వరకు
కరణం - భాలవ సా. 5:51 వరకు, భాలవ సా. 5:51 వరకు
వర్జ్యం - లేదు
దుర్ముహూర్తం - మ. 12:02 నుండి మ. 12:47 వరకు
రాహుకాలం - మ. 12:25 నుండి మ. 1:48 వరకు
యమగండం - ఉ. 8:16 నుండి ఉ. 9:39 వరకు
గుళికాకాలం - ఉ. 11:02 నుండి మ. 12:25 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 5:17 నుండి ఉ. 6:05 వరకు
అమృత ఘడియలు - మ. 3:22 నుండి సా. 5:10 వరకు
అభిజిత్ ముహూర్తం - లేదు


సంపుటి: 3 సంచిక: 107 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ బుధవారం, జనవరి 14 2026 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,


# ఈ నెల 18న కేబినెట్ భేటీ

## - సంప్రదాయానికి భిన్నంగా ఈసారి మేడారంలో

**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 18న ములుగు జిల్లా మేడారంలో నిర్వహి ంచాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర ఈ నెల 28న ప్రారంభం కానుండటంతో సంప్రదాయానికి భిన్నంగా ఈసారి మేడారంలో కేబినెట్ భేటీ నిర్వహించనున్నట్లు తెలిసింది.18న ఉదయం ఉమ్మ డి ఖమ్మం జిల్లాలో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్? రెడ్డి శంకుస్థాపనలు చేస్తారు. అక్కడే కాంగ్రెస్? పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొంటారు. అనంతరం సీపీఐ వంద సంవత్సరాల వేడుకలకు సీఎం హాజరవుతారు. అదే రోజున సాయంత్రానికి ముఖ్యమంత్రి సహా మంత్రివర్గం మేడారం చేరుకుంటారు. ఆపై 5 గంటల తర్వాత కేబినెట్ సమావేశమయ్యే అవకాశాలున్నాయి.కీలక అంశాలపై చర్చలు : 19న ఉదయం అమ్మవార్ల నూతన ప్రాంగణ ప్రారంభోత్సవం, దర్శనం పూర్తయిన తర్వాత ముఖ్యమంత్రి హైదరాబాద్?కు తిరుగు పయనమవుతారు. అదే రోజు రాత్రి దావోస్?కు వెళ్తారు. 18న మేడారంలో నిర్వహించాలని యోచిస్తున్న మంత్రివర్గ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించనున్నట్లు సమాచా రం. ప్రధానంగా త్వరలో పురపాలక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో పట్టణాభివృద్ధి పథకాలపై చర్చించే అవకాశం ఉంది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపైనా కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకునే



అవకాశాలున్నాయి. ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్? ప్రవేశపెట్టనుండటంతో అందుకు అనుగుణంగా శాఖల వారీగా రాష్ట్ర బడ్జెట్? రూపకల్పనపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేయనున్నట్లు సమాచారం. రైతు భరోసా నిధుల విడుదల, హ్యామ్? రోడ్లు, తదితర అంశాలపైనా నిర్ణయాలు తీసుకునే అవకాశముంది.30 లక్షల మంది వస్తారని అంచనా : మేడారం మహాజాతర నిర్వహణలో ఆర్టీసీ ఎంతో కీలక పాత్ర పోషిస్తుంది.

ఇంకో రెండు వారాల్లో మహా జాతర ప్రారంభం కానుంది. కాగా ఈ జాతర ఏర్పాట్ల కోసం ప్రభుత్వం ఆర్టీసీకి నిధులను కేటాయించింది. కిందటి సంవత్సరం జాతరలో సుమారుగా 20 లక్షల మంది భక్తులు ఆర్టీసీలో ప్రయాణించారు. ఈ సంత్సరం 30 లక్షల మంది వరకూ వస్తారని ఆర్టీసీ అంచనా వేస్తోంది. దీనికి అనుగుణంగా బస్సులు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తోంది.14 వేల మంది సిబ్బంది : గత సంవత్సరం జారత కోసం 3,500 బస్సులను ఉపయోగించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తోంది. దీనిని దృష్టిలో ఉంచుకుని అదనంగా 500 బస్సులను ఏర్పాటు చేశారు. ఈ నాలుగు వేల బస్సులు ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్?, కరీంనగ్, నిజామాబాద్? జిల్లాల్లోని 51 పాయింట్ల నుంచి బస్సులు నడిపించనున్నారు. ఈ నెల 25 నుంచి ఆయా ప్రాంతాల నుంచి సర్వీసులు ప్రారంభం కానున్నాయి. దీనిలో మొత్తం 14 మంది సిబ్బంది సేవలు అందించనున్నారు. హైదరాబాద్? నుంచి ప్రత్యేకంగా ఏసీ బస్సులను ఏర్పాటు చేయనున్నారు. అయితే వాటికి ఆన్?లైన్? రిజర్వేషన్? సదుపాయం కల్పించలేదు.






## కాంగ్రెస్‌లోకి కవిత ఎంట్రీపై

# పీసీసీ చీఫ్ క్లారిటీ



**హైదరాబాద్, జనవరి 13:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారం టూ కొద్దిరోజులుగా వస్తున్న వార్తలపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందిం చారు. మంగళవారం నాడు మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. కవితను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే అవకాశమే లేదని స్పష్టం చేశారు. తెలంగాణాలో బీఆర్ఎస్ పార్టీకి గతం తప్ప.. భవిష్యత్తు లేదంటూ వ్యాఖ్యానించారు. కేసీఆర్ కుటుంబ అవినీతి గురించి కవిత నిజాలు చెప్తున్నారన్నారు. తాము చేసిన ఆరోపణలపై కవిత సమాధానం రూపంలో రుజువై ందని చెప్పారు. కవిత మాటలతో కేసీఆర్ అవినీతి నిజమని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని ఆయన చెప్పారు.గెలిచే అభ్యర్థులకే టికెట్‌సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణా ప్రయోజనాలే ముఖ్యమని.. ఒక్క నీటిబొట్టును కూడా వదలమని తేల్చిచెప్పారు. అజారుద్దీన్, కోదండరామ్ ఎమ్మెల్సీల విషయంలో మంచి స్పందన వస్తోందని నమ్ముతున్నట్లు తెలిపారు. ఏప్రిల్‌లో కార్పొరేషన్ ఛైర్మన్లను భర్తీ చేస్తామని ప్రకటించారు. పదవులు తక్కువ అయ్యాయని... ఆశావహులు ఎక్కువ అయ్యారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల కోసం పార్టీ తరఫున ఒక కమిటీ వేస్తామని.. సర్వేల ఆధారంగా టికెట్ల ఇస్తామని చెప్పారు. గెలిచే అభ్యర్థులకే టికెట్ ఇస్తామని మహేశ్ కుమార్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పొత్తుపై పీఏసీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# బ్రిడ్జ్ పైసలు నేను తెచ్చిన

## - వాగ్వాదానికి దిగిన ఈటల, బీఆర్ఎస్ ఎమ్మెల్యే



**మేడ్చల్ జిల్లా:** మేడ్చల్ జిల్లాలోని మచ్చబొల్లారంలో రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమం వేడుక కన్నా ఘర్షణకు వేదికగా మారింది. కార్యక్రమానికి హాజరైన బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ మరియు బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మధ్య తీవ్ర మాటల యుద్ధం జరిగింది.వంతెన పనులకు అవసరమైన నిధులు ఎవరు తెచ్చారనే విషయంపై ఇద్దరు నేతలు పరస్పరం ఆరోపణలు చేసుకున్నారు. నిధులు తమ పార్టీ కృషితోనే లభించాయని ఒకరిపై మరొకరు వాదించడంతో వాగ్వాదం తీవ్రరూపం దాల్చింది. కొంతసేపు ఇద్దరి అనుచరుల మధ్య తోపులాట కూడా చోటు చేసుకుంది.పరిస్థితి ఉద్రిక్తం కావడంతో పోలీసులు వెంటనే జోక్యం చేసుకుని ఇరువర్గాలను విడదీసి శాంతింపజేశారు. ఉద్రిక్తత నెలకొన్న నేపథ్యంలో ఈటల రాజేందర్ ఆగ్రహంతో కార్యక్రమం నుండి బయటకు నడుచుకుంటూ వెళ్లిపోయారు.ఒక అభివృద్ధి కార్యక్రమం రాజకీయ ద్వేషాల వేదికగా మారిన ఈ ఘటన, బీజేపీ––బీఆర్ఎస్ నేతల మధ్య ఉన్న ఉద్రిక్తత మరలా బయటపడినట్లుగా పరిశీలకులు భావిస్తున్నారు. ఈ సంఘటనతో మచ్చబొల్లారంలో కొద్ది సమయానికి గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి.

## సంక్రాంతి వేడుకల్లో సీఎం చంద్రబాబు

# ప్రజలతో మమేకమై

**తిరుపతి, జనవరి 13 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత గ్రామమైన నారావారిపల్లెలో సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో కలిసి సరదాగా గడిపారు. తన నివాసం ముందున్న మైదానంలో చుట్టుపక్కల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన గ్రామీణ క్రీడా పోటీలను సీఎం చంద్రబాబు, నారా భువనేశ్వరి దంపతులు స్వయంగా వీక్షించారు. అనంతరం విజేతలకు




బహుమతులు అందజేసి, పిల్లలతో ఫొటోలు దిగి వారిలో ఉత్సాహం నింపారు. ఈ వేడుకల్లో నారా, నందమూరి కుటుంబాలకు చెందిన చిన్నారులు కూడా పాల్గొనడం విశేషం. సొంతూరులో పండుగ జరుపుకొంటూనే.. అటు కుటుంబ సభ్యులు, ఇటు సామాన్య ప్రజలతో సమయాన్ని గడుపుతూ.. సీఎం అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. రాజకీయ హడావుడికి దూరంగా, గ్రామీణ వాతావరణంలో జరిగిన ఈ వేడుకలు స్థానికుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.



TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

## ఏవైనా ఉంటే గవర్నమెంట్‌ను అడుక్కోండి



**మంచిర్యాల జిల్లా :** మంచిర్యాల జిల్లాలో మంత్రి వివేక్ వెంకటస్వామికి నిరసన సెగ తగిలింది. తమ ప్రాంత సమస్యలపై క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రజలు మంత్రిని నిలదీశారు. ముఖ్యంగా రహదారి పనులు కూడా చేపట్టకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లయినా ఒక్క అభివృద్ధి పని కూడా కనిపించడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు.స్థానికుల ప్రశ్నలతో మంత్రి వివేక్ వెంకటస్వామి తీవ్ర అసహనానికి గురయ్యారు. సమస్యలపై నిలదీసిన ప్రజలతోనే మంత్రి వివేక్‌తో పాటు డీసీసీ అధ్యక్షుడు రఘునాథ రెడ్డి దురుసుగా ప్రవర్తించారు. రహదారి అవసరమైతే ప్రభుత్వాన్ని అడుక్కోండంటూ నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. తమ సమస్యల గురించి వినకుండా, దురుసుగా వ్యవహరించారంటూ మంత్రి వివేక్ తీరుపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.

# ' అరైవ్ - ఎలైవ్ ' నిరంతర రోడ్డు భద్రత ఉద్యమం

## జిల్లా ఎస్పి : కే నరసింహ ఐపీఎస్

**రోడ్డు ప్రమాదాల రహిత సూర్యాపేట జిల్లా కోసం పౌరులు బాధ్యతగా వ్యవహరించాలి, రోడ్డు భద్రతపై జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపిఎస్ పిలుపు**

**టుడే తెలంగాణ న్యూస్ (సూర్యాపేట)**

'అరైవ్ - ఎలైవ్ణ (సురక్షిత గమ్యం - సజీవ ప్రయాణం) అనేది కేవలం ఒక్క రోజు కార్యక్రమం కాదని, నిరంతర సామాజిక ఉద్యమమని జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపిఎస్ గారు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో కిరాణా ఫ్యాన్సి మర్చంట్ హాల్ నందు నిర్వహించిన రోడ్డు భద్రతా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అరైవ్ - ఎలైవ్ కార్యక్రమాన్ని ప్రారంభించింది ప్రసంగించారు. రోడ్డు భద్రత పట్ల ప్రతి పౌరుడు, ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పౌరులు బాధ్యతగా ఉండడం, ప్రయాణ సమయంలో సురక్షిత గమ్యాలను చేరుకోవడం లక్ష్యంగా రాష్ట్ర డిజిపి గారి ఆధ్వర్యంలో అరైవ్ - ఎలైవ్ అనే కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని ఇది ఈరోజు జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రతి కాలనీలో ప్రతి మండలంలో పోలీసులు పౌరుల భాగస్వామ్యంతో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రత





పట్ల పౌరులకు విస్తృత అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాల నివారణ కోసం కృషి చేస్తామని అన్నారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ ద్వారా ప్రమాదాలను నివారించవచ్చు అని సూచించారు, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలను నూటికి నూరు శాతం అరికట్టవచ్చని వ్యక్తం చేశారు. వాహన చోదకుల నిర్లక్ష్యమే ప్రాణాంతకమవుతోందని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు మాత్రమే కాకుండా, వెనుక కూర్చున్న వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లేనిపక్షంలో కఠిన జరిమానాలు విధిస్తామని స్పష్టం చేశారు. కారులో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీటు బెల్ట్ ధరించాలని, రాంగ్ రూట్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్ మృత్యువుకు ఆహ్వానం పలకడమేనని అన్నారు. మద్యం సేవించి వాహనం నడిపేవారి పట్ల రాజీలేని కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రహదారి నియమాలు పాటించి ఇతరులకు ఆదర్శంగా నిలిచే పౌరులను 'రహవీర్ణ (రహదారి హీరో) అని ఆయన అభివర్ణించారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, ప్రజలు బాధ్యతగా మెలగాలని ఎస్పీ కోరారు. అంతరం రోడ్డు భద్రత పట్ల ఆటో డ్రైవర్లు, విద్యార్థులు, పౌరులు, అధికారులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం నందు డిఎస్పీ ప్రసన్న కుమార్, ఇంచార్జ్ ఆర్టీవో జయప్రకాష్ రెడ్డి, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఆర్టిసి డిఎం సునీత, జిల్లా ఆస్పత్రి ఆర్ఎంఓ గీతావాణి, ఆర్ఐఓ ప్రశాంతి, ఎస్ఐ లు సాయిరాం, ఏడుకొండలు, మహేందర్, ఐలయ్య, వెంకన్న సిబ్బంది ఉన్నారు.

# మేడారం జంపన్నవాగు ప్రధాన ఆర్చీకి కలరింగ్




**తాడ్వాయి(ములుగు):** మేడారం జంపన్నవాగుకు ముందు భాగంలో ఉన్న ఆర్చీకి దేవస్థానం అధికారులు కలరింగ్ పనులు చేపట్టారు. మహాజాతర సందర్భంగా ప్రధానంగా దేవస్థానంలో ఆర్చీగేట్, పూజారుల, భక్తుల వసతి గృహాలు, ఆన్నదాన సత్రాలు, హుండీల భద్రత గదులు పలు నిర్మాణాలకు రంగులు వేస్తున్నారు.దొంగలున్నారు జాగ్రత్త..తాడ్వాయి: వనదేతలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకోవడానికి వచ్చే భక్తులను పోలీస్, దేవాదాయ అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. మేడారంలో దొంగలు ఉన్నారని, భక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. జేబు దొంగల ఫొటోలను ముద్రించిన ఫ్లెక్సీలను దేవస్థానం ప్రాంగణం, పరిసరాల్లో ఏర్పాటు చేశారు. భక్తులు భక్తిభావంతో సమ్మక్క- సారలమ్మలను దర్శించుకోవడానికి వస్తున్నారని, అదును చూసి భక్తుల డబ్బులు, సొమ్ములను దోచుకుంటున్నారని అధికారులు తెలిపారు.

# సీఎం ఫొటోల వివాదం తెలంగాణాలో సంచలన సిట్ ఏర్పాటు

**హైదరాబాద్, జనవరి 13 :** హైదరాబాద్ సీసీఎస్‌తో పాటు నారాయణపేట జిల్లా మద్దూర్‌లో నమోదైన సంచలన కేసుల్లో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డిప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేశారు. ఈ సిట్‌కు హైదరాబాద్ సీపీ సజ్జనార్‌నాయకత్వం వహించనున్నారు. మొత్తం ఎనిమిది మంది సభ్యులతో ఈ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు డీజీపీ.సీఎం ఫొటోలు పోస్ట్ చేసిన కేసు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫొటోలను అసభ్యకరంగా పోస్ట్ చేసిన వ్యవహారంలో తెలంగాణా పబ్లిక్ టీవీ వాట్సాప్ గ్రూప్‌నకు చెందిన కావలి వెంకటేశ్‌పై కేసు నమోదైంది. కాంగ్రెస్ నేత గూళ్ల నరసింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 11న మద్దూర్ పోలీసులు కేసు నమోదు చేశారు.మహిళా ఐఏఎస్ అధికారిపై వార్తలపై.తాజాగా ఓ మహిళా ఐఏఎస్ అధికారిని కించపరిచే విధంగా వార్తలు




టెలికాస్ట్ చేసిన వ్యవహారంలో హైదరాబాద్ సీసీఎస్‌లో మరో కేసు నమోదైంది. ఈ కేసులో రెండు తెలుగు న్యూస్ ఛానల్స్, ఏడు యూట్యూబ్ ఛానళ్లపై కేసులు నమోదు చేశారు. ఈ వ్యవహారంపై ఐఏఎస్ అధికారుల సంఘం కార్యదర్శి జయేశ్ రంజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు చర్యలు చేపట్టారు.బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసులుఈ రెండు కేసుల్లో నిందితులపై దీమా సెక్షన్లు 75, 78, 79, 351(1), 352(2) కింద కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.సిట్ దర్యాప్తుఈ రెండు కీలక కేసుల్లో దర్యాప్తు బాధ్యతను సిట్‌కు అప్పగించారు.సిట్ సభ్యుల వివరాలునార్త్ రేంజ్ జాయింట్ సీపీ – శ్వేతచేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్‌హైదరాబాద్ అడ్మిన్ డీసీపీ వెంకటలక్ష్మిసైబర్ క్రైం డీసీపీ అరవింద్ బాబువి జిలెన్స్ అదనపు ఎస్పీ ప్రతాప్ కుమార్‌సీసీఎస్ ఏసీపీ -- గురు రాఘవేంద్రసీఐ సెల్ ఇన్‌స్పెక్టర్ -- శంకర్ రెడ్డిసైబర్ సెల్ ఎస్సై -- హరీశ్

# జనగామ జిల్లాను రద్దు చేస్తే ఊరుకోం



**జనగామ:** జిల్లాల పునర్వ్యవస్థీకరణ పేరుతో జనగామ జిల్లాను రద్దు చేయాలని చూస్తే జిల్లా అగ్నిగుండం అవుతుందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హెచ్చరించారు. జనగామలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని ఆరు జిల్లాలను కలిపి తిరిగి వరంగల్ జిల్లాగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేలు నాయుని రాజేందర్‌రెడ్డి, కడియం శ్రీహరి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పోరాడి సాధించుకున్న జనగామ జిల్లాను రద్దు చేయాలని చూస్తే ఇక్కడి ప్రజలు ఊరుకోరన్నారు.జిల్లాకు సర్వాయి పాపన్న పేరును పెడతామని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి, ఇప్పుడు ఏకంగా జిల్లానే లేకుండా చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. కడియం శ్రీహరి ముందు నుంచీ జనగామ జిల్లాను వ్యతిరేకించారని గుర్తు చేశారు. జనగామ జిల్లాను మూసేయాలని చూస్తే ప్రభుత్వమే మూత పడుతుందన్నారు. జనగామ జిల్లాను వరంగల్ కమిషనరేట్ పరిధి నుంచి తొలగించి ప్రత్యేకంగా ఎస్పీని కేటాయించాలన్నారు.


# సన్మానం తీరు మారింది రహదారిని సాధించిన వారిని అభినందించిన హైడ్రా కమిషనర్

**మేడ్చల్ :** ప్రజా సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో పనిచేస్తున్న హైడ్రా కార్యాలయంలో సోమవారం ఒక అరుదైన, స్ఫూర్తిదాయకమైన సంఘటన చోటుచేసుకుంది. సాధారణంగా పనులు పూర్తి చేసిన అధికారులను ప్రజలు సన్మానించడం చూస్తుంటాం.. కానీ ఇక్కడ కమిషనర్ ఏవీ రంగనాథ్ బాధితులనే సన్మానించి అందరినీ ఆశ్చర్యపరిచారు. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా పరిధిలోని దుండిగల్ మున్సిపాలిటీలో 'డాలర్ మెడోస్ణ కాలనీ ఉంది. దాదాపు 20 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ లేఅవుట్‌లో 250 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి.అయితే.. అక్కడి ఐదు ఎకరాల భూమిని అభివృద్ధి చేస్తున్న ఒక వ్యక్తి.. నిబంధనలకు విరుద్ధంగా లేఅవుట్ రహదారిని ప్రహరీ గోడ కట్టి మూసేశారు. దీనివల్ల కాలనీ నివాసితులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ అన్యాయంపై కాలనీ ప్రతినిధులు ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా.. హైడ్రా విభాగం తక్షణమే స్పందించింది. క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, అక్రమ కట్టడాలను తొలగించి ప్రజలకు రహదారిని పునరుద్ధరించారు.ఈ విజయానికి గుర్తుగా కాలనీవాసులు సోమవారం హైడ్రా కార్యాలయానికి చేరుకున్నా




రు. కమిషనర్ ఏవీ రంగనాథ్ కి మిఠాయిలు తినిపించి.. శాలువాతో సత్కరించాలని వారు భావించారు. కానీ రంగనాథ్ వారి విజ్ఞప్తిని సున్నితంగా తిరస్కరించి.. రివర్స్ సన్మానం చేశారు. తన హక్కుల కోసం పోరాడి విజయం సాధించిన కాలనీ ప్రతినిధులను కమిషనర్ స్వయంగా శాలువాలతో సత్కరించారు. 'అక్రమాలను సహించకుండా నిలబడిన మీరే నిజమైన హీరోలు, మీరు మరికొందరికి ఆదర్శం' అని ఆయన ప్రశంసించారు.ఈ సమస్య పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించిన హైడ్రా ఇన్‌స్పెక్టర్ నరేష్‌ను కూడా కమిషనర్ ప్రత్యేకంగా అభినందిం చారు. ప్రభుత్వ యంత్రాంగం, ప్రజల మధ్య సమన్వయం ఉంటే ఫలితాలు ఎలా ఉంటాయో ఈ ఘటన నిరూపించింది. రహదారి ఆటంకాలు తొలగిన వెంటనే దుండిగల్ మున్సిపాలిటీ అధికారులు అక్కడ సిమెంట్ రోడ్డు నిర్మించి రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచారు. ఆక్రమణలపై మౌనంగా ఉండకుండా.. చట్టబద్ధమైన మార్గాల్లో అధికారులను ఆశ్రయిస్తే న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని ఈ ఉదంతం ప్రజల్లో పెంచింది. డాలర్ మెడోస్ కాలనీవాసులు ప్రదర్శించిన ఈ చైతన్యం ఇతర ప్రాంతాల్లోని సమస్యల పరిష్కారానికి ఒక దిక్సూచిగా మారుతుందని హైడ్రా కమిషనర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# జ్ఞాన సరస్వతీ ఆలయంలో అవకతవకలు ఆలస్యంగా వెలుగులోకి.



**నిర్మల్, జనవరి 13:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన బాసర జ్ఞాన సరస్వతీ దేవి ఆలయంలో ఆర్థిక అక్రమాలు, అవకతవకలపై విజిలెన్స్ బృందం దృష్టి సారించింది. ఆలయంలో భక్తుల నుంచి సేకరించే హుండీ ఆదాయం, దాన ధర్మాలు, పూజలు, ప్రసాదాలు వంటి ఆర్థిక లావాదేవీలను గోప్యంగా పరిశీలించిన విజిలెన్స్ బృందం, పలు విభాగాల్లో అవకతవకలు జరుగుతున్నట్లు ప్రాథమికంగా నిర్ధారించింది. సాధారణ భక్తుల రూపంలో ఆలయంలోకి వచ్చిన విజిలెన్స్ అధికారులు.. ఆలయ సిబ్బంది ఆర్థిక వ్యవహారాలు, రికార్డులు, లావాదేవీలను పరిశీలించారు. ఈ విచారణ గత కొన్ని రోజులుగా గోప్యంగా జరిగినట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఈ అంశం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఈ అంశాలపై విజిలెన్స్ బృందం లోతుగా దర్యాప్తు చేపట్టింది. రెండు రోజుల్లో పూర్తి వివరాలతో కూడిన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనుంది. ఈ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా.. బాసర సరస్వతీ దేవి ఆలయం దేశంలోనే ప్రసిద్ధ సరస్వతీ దేవాలయాల్లో ఒకటిగా పేరుపొందింది. జ్ఞానాన్ని, విద్యను ప్రసాదించే సరస్వతీదేవి సన్నిధిలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేస్తే వారికి చదువు బాగా అబ్బుతుందని, భవిష్యత్తులో గొప్ప ప్రయోజకులు అవుతారని భక్తుల విశ్వాసం. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశ విదేశాల నుంచి కూడా భక్తులు సరస్వతీ దేవిని దర్శించుకోవడానికి వస్తుంటారు. ఇలాంటి పవిత్ర క్షేత్రంలో అక్రమాలు జరుగుతున్నాయనే విషయం భక్తుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

# మున్సిపల్ పోరుకు లైన్ క్లియర్ ఖరారైన బీసీ రిజర్వేషన్‌లు

**హైదరాబాద్, జనవరి 13 :** తెలంగాణలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి బీసీ రిజర్వేషన్లను ఖరారు చేస్తూ బీసీ డెడికేటెడ్ కమిషన్ ప్రభుత్వంకు కీలక నివేదికను సమర్పించింది. డెడికేటెడ్ కమిషన్ సిఫారసుల ప్రకారం మొత్తం 50 శాతం రిజర్వేషన్లలో ఎస్సీ, ఎస్టీ కోటాను మినహాయించిన తరువాత మిగిలిన రిజర్వేషన్లను బీసీలకు కేటాయించాలని సూచించింది. పట్టణ ప్రాంతాల్లో గ్రామాలతో పోల్చితే ఎస్సీ, ఎస్టీ జనాభా తక్కువగా ఉన్న నేపథ్యంలో వారికి కలిపి 15 శాతానికి పైగా రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు తెలుస్తోంది.బీసీలకు మాత్రం 34 శాతానికి పైగా రిజర్వేషన్లు కల్పించాలని కమిషన్ స్పష్టంగా పేర్కొన్నట్లు సమాచారం. ఈ నివేదిక ఆధారంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల వారీగా రిజర్వేషన్లను ఒకటి, రెండు రోజుల్లో ఖరారు చేసే అవకాశం ఉంది. అనంతరం తుది వివరాలను రాష్ట్ర ఎన్నికల సంఘానికి పురపాలక శాఖ




అందజేయనుంది.ఇదిలా ఉండగా, రాష్ట్రంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల తుది జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 117 మున్సిపాలిటీలు, ఆరు కార్పొరేషన్లలో మొత్తం 52,42,993 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించింది. వీరిలో 25,62,358 మంది పురుష ఓటర్లు కాగా, 26,80,005 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఇతర ఓటర్ల సంఖ్య 630గా ఎన్నికల సంఘం ప్రకటించింది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల వారీగా తుది ఓటర్ల జాబితా ఇప్పటికే ప్రచురితమైంది.బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక సమర్పణతో పాటు ఓటర్ల తుది జాబితా విడుదల కావడంతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమైంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం త్వరలోనే మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# రేవంత్‌రెడ్డిది అహంకారమా అజ్ఞానమా

**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ట్రాఫిక్ చలాన్‌లను ఆటోడెబిట్ ద్వారా నేరుగా బ్యాంకు ఖాతాల నుంచి వసూలు చేయాలని సీఎం పోలీసులకు సూచించడంపై ఆయన మండిపడ్డారు. రేవంత్‌రెడ్డికి కనీస రాజ్యాంగ స్ఫూర్తి లేదు, అవగాహన లేదని విమర్శించారు.ముఖ్యమంత్రి మాట అంటే ఆదేశమని, అలాంటి ఆదేశానికి చట్టబద్ధత, నియమనిబద్ధత ఉండాలని శ్రవణ్ చెప్పారు. సీఎం స్థాయి వ్యక్తి ఏదిపడితే అది మాట్లాడటం కరెక్టు కాదని, అలా మాట్లాడితే ఆ వ్యక్తి జోకర్‌గా మిగిలిపోతారని అన్నారు. రేవంత్‌రెడ్డి జోకర్‌లా ఎందుకు మాట్లాడుతున్నారో అర్థం కావడంలేదని, ఆయనది అహంకారమా, అజ్ఞానమా, అమాయకత్వమా..? తెలియదని వ్యాఖ్యానించారు.తాము అధికారంలోకి ట్రాఫిక్ చలాన్‌లపై 50 శాతం డిస్కౌంట్ ఇస్తమని చెప్పిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు నేరుగా బ్యాంకు ఖాతాల నుంచి ఆటోడెబిట్ ద్వారా చలాన్‌లను వసూలు చేయాలని సూచించడం దారుణమని అన్నారు. ఆటోడెబిట్ ద్వారా ట్రాఫిక్ చలాన్‌లను వసూలు చేయాలనే నిర్ణయంతో సీఎం.. విచ్చలవిడి అవినీతికి, దోపిడీకి తెరలేపారని





ఆరోపించారు.శ్రవణ్ మాట్లాడుతూ, ఇటీవల ప్రభాస్ పెద్దమ్మ కేటీఆర్‌ను కలిసినప్పుడు కేసీఆర్ ప్రభుత్వం మళ్లీ వస్తుందని ఆమె చెప్పినందుకు, కాంగ్రెస్ ప్రభుత్వం కోపంతో స్పందించి చిత్రానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుందని విమర్శించారు. జీవో ఉన్నట్టే ఇచ్చి, తర్వాత హైకోర్టు స్టే వస్తుందనేలా సన్నాహాలు చేసినట్టుగా ప్రభుత్వం ప్రవర్తించిందని ఆరోపించారు.ఒక సినిమాకు అనుమతి ఇస్తూ, మరొక సినిమాను నిరాకరించడం వెనుక స్పష్టమైన రాజకీయ ఉద్దేశం ఉందని శ్రవణ్ ప్రశ్నించారు. సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి ప్రమేయం లేకుండా సీఎం స్వయంగా నిర్ణయాలు తీసుకుంటున్నారన్న హరీశ్ రావు వ్యాఖ్యలు సత్యమని ఆయన అన్నారు.ఈ వివాదంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడే తీరును కూడా శ్రవణ్ తీవ్రంగా విమర్శించారు. ఆత్మగౌరవం ఉంటే కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెంటనే తన మంత్రిపదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రభాస్ సినిమా భారీగా విడుదలై కలెక్షన్లు సాధిస్తున్నప్పటికీ, ఈ వివాదంతో రాజకీయ రంగంలో చర్చలు మళ్లీ పెరిగాయి. సినిమా రంగం కూడా అధికార నిర్ణయాల కారణంగా రాజకీయ చర్చల్లోకి లాగబడుతున్నదని ఈ విషయం మరోసారి స్పష్టమైంది.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# అమరావతి అభివృద్ధిలో మరో కీలక అడుగు కొత్త పనులకు గ్రీన్ సిగ్నల్

**అమరావతి, జనవరి13 :** అమరావతిలో పలు ప్రాజెక్టులకు ల్యాండ్ పూలింగ్ జరుగుతోందని ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. అమరావతి మండలంలోని 3 గ్రామాల్లో మొదటి రోజే 1000 ఎకరాలు పూలింగ్‌కు ఇచ్చారని పేర్కొన్నారు. అంటే మూడు గ్రామాల్లో 25 శాతం ల్యాండ్ పూలింగ్ పూర్తైందని చెప్పుకొచ్చారు. అమరావతి మండలం కర్లపూడిలో మంగళవారం రోడ్డు పనులకు మంత్రి నారాయణ, ఎమ్మెల్యే బాష్యం ప్రవీణ్ శంకుస్థాపన చేశారు. నిన్న ల్యాండ్ పూలింగ్ ప్రారంభానికి వెళ్లిన మంత్రిని రోడ్డు వేయాలని రైతులు కోరారు. రైతులు అడిగిన వెంటనే రోడ్డు నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయించి.. కాంట్రాక్ట్ సంస్థకు పనులు అప్పగించారు. కర్లపూడి నుంచి అనంతవరం వరకు.. 2.9 కిలోమీటర్ల రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. వారం రోజుల్లో రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని కాంట్రాక్ట్ సంస్థకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు.స్పోర్ట్స్ సిటీ అవసరం.భూములిచ్చిన రైతులను తాను



ప్రత్యేకంగా అభినందిస్తున్నానని అన్నారు. ఎమ్మెల్యే ప్రవీణ్ దగ్గరుండి రైతులను ఒప్పిస్తున్నారని తెలిపారు. అమరావతి అభివృద్ధి జరగాలంటే ఇన్నర్ రింగ్ రోడ్డు, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ అవసరమని చెప్పుకొచ్చారు. నెల రోజుల్లోగా 80 శాతం భూమి ల్యాండ్ పూలింగ్ ద్వారా తీసుకుంటానని ఎమ్మెల్యే ప్రవీణ్ చెప్పారని అన్నారు. 80 శాతం పూలింగ్ పూర్తి కాగానే మాస్టర్ ప్లాన్ డిజైన్ చేసి, టెండర్లు పిలుస్తామని వెల్లడించారు. రైతులకు ఇచ్చే ప్లాట్‌లలో ముందుగా రెండు వరుసల రోడ్డు పూర్తి చేస్తామని తెలిపారు. కర్లపూడిలో 3.9 కిలోమీటర్ల రోడ్డు బాగోలేదని నిన్న గ్రామ సభలో అడిగారని అన్నారు. వెంటనే రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశామని.. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# పండగపూట ప్రయాణికులకు శుభవార్త చెప్పిన ప్రభుత్వం


**విశాఖపట్నం :** ఫ్రీ బస్సు, ఆర్టీసీ ఛార్జీలపై కీలక ప్రకటన సంక్రాంతి పండుగ వేళ సొంతూళ్లకు ప్రయాణమైన వారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పండుగ వేళ ఆర్టీసీ ఛార్జీల పెంపు లేదని, అలాగే మహిళల కోసం తీసుకువచ్చిన ఉచిత ప్రయాణ సౌకర్యం యథవిధిగా కొనసాగుతుందని ఏపీ రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రకటించారు. ఈ ఏడాది అదనపు ఛార్జీల భారం ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రైవేట్ బస్సులు అక్రమంగా ఛార్జీలు పెంచితే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే ఆ బస్సులను సీజ్ చేస్తామని హెచ్చరించారు.ఈ సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున పండుగ కానుకగా ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రకటించారు. దీని ప్రకారం, ఈ సంవత్సరం సంక్రాంతి పండగ సందర్భంగా.. ఆర్టీసీ ఛార్జీల్లో ఎటువంటి పెంపు ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. ప్రైవేట్ బస్సులు కూడా అక్రమంగా అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



నిబంధనలు ఉల్లంఘించే ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను సీజ్ చేస్తామని తెలిపారు. సొంత, ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించే వారు జాగ్రత్తగా, క్షేమంగా తమ ఊళ్లకు చేరుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.సంక్రాంతి పండుగ రద్దీ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అదనపు బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చింది. మహిళలకు కల్పిస్తున్న ఉచిత బస్సు ప్రయాణంపై ఈ రద్దీ ప్రభావం పడకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంటోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం యథవిధిగా కొనసాగుతుందని మంత్రి స్పష్టం చేశారు. ప్రైవేటు ట్రావెల్స్ దోపిడీపై వస్తున్న వార్తల నేపథ్యంలో, వాటిని అరికట్టేందుకు ఇప్పటికే అధికారులు రంగంలోకి దిగి తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రైవేటు ట్రావెల్స్ ఛార్జీలు పెంచితే ఫిర్యాదు చేయడానికి ప్రత్యేక టోల్ ఫ్రీ నంబర్‌ను కూడా అందుబాటులోకి తెచ్చారు. దీనివల్ల ఈసారి ఏపీలో ప్రయాణికులకు సంక్రాంతి ప్రయాణ ఇబ్బందులు తప్పుతాయని అధికారులు అభిప్రాయపడుతున్నారు.సంక్రాంతి రద్దీ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే కూడా ప్రయాణికులకు శుభవార్త చెప్పింది. ప్రయాణికుల సౌకర్యార్థం 12 జన్‌సాధారణ ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది. ఇవి విజయవాడ – విశాఖపట్నం రూట్‌లో నడవనున్నాయి. ఈ ప్రత్యేక రైళ్లు జనవరి 15వ తేదీ మినహా, జనవరి 12 నుంచి 18వ తేదీ వరకు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయి. ఈ రైళ్లలో ప్రయాణించడానికి ముందస్తు రిజర్వేషన్ అవసరం లేదు. రైల్వే శాఖ తీసుకున్న ఈ నిర్ణయంతో సాధారణ ప్రయాణికులకు పెద్ద ఊరట లభించనుంది.

# ఇస్రో PSLV-C62 ప్రయోగం విఫలం కారణాలు చెప్పిన మాజీ ఇస్రో ఇంజనీర్

**శ్రీహరికోట:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) 2026 సంవత్సరాన్ని భారీ ప్రయోగంతో ప్రారంభించింది. జనవరి 12న శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి 'వర్క్‌హార్స్'గా పిలవబడే పీఎస్ఎల్వీ (గూూం-జ62) రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. దేశ రక్షణ, వ్యవసాయం మరియు విపత్తు నిర్వహణ కోసం రూపొందించిన 'అన్వేష' ఉపగ్రహంతో పాటు నేపాల్, థయిలాండ్ వంటి దేశాలకు చెందిన మరో 15 చిన్న ఉపగ్రహాలను ఇది మోసుకెళ్లింది. అయితే, అందరూ ఊహించినట్లుగా ఈ ప్రయోగం విజయవంతం కాలేదు.అసలేం జరిగింది?రాకెట్ ప్రయాణం మొదటి రెండు దశల్లో అత్యంత సాఫీగా సాగింది. కానీ, మూడవ దశ చివరిలో ఊహించని సాంకేతిక సమస్య ఎదురైంది. ఉపగ్రహాలను సరైన కక్ష్యలోకి నెట్టాల్సిన మూడవ దశ ఇంజిన్ పనితీరులో తేడా రావడంతో రాకెట్ తన దారి తప్పింది. అంతరిక్షంలో ఏదైనా వస్తువు భూమి చుట్టూ తిరగాలంటే దానికి ఒక నిర్దిష్టమైన వేగం (సెకనుకు సుమారు 7.6 కి.మీ) ఉండాలి. కానీ ఈ ప్రయోగంలో రాకెట్ ఆ వేగాన్ని అందుకోలేకపోయింది.ఖచ్చితమైన వేగం ంరియు



దిశను అందుకోకపోవడంతో, ఉపగ్రహాలు కక్ష్యలోకి చేరడానికి బదులుగా తిరిగి భూమి వైపు ప్రయాణించాయి. భూ వాతావరణంలోకి తిరిగి ప్రవేశించే క్రమంలో గాలితో కలిగే ఘర్షణ వల్ల ఏర్పడిన విపరీతమైన వేడికి (వేల డిగ్రీల ఉష్ణోగ్రత) ఆ ఉపగ్రహాలన్నీ ఆకాశంలోనే కాలిపోయాయి. వీటి అవశేషాలు ఎవరికీ హాని కలగకుండా సముద్రంలో పడిపోయి ఉండవచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఎదురుదెబ్బల నుంచి నేర్చుకునే ఇస్రోపీఎస్ఎల్వీ రాకెట్ చరిత్రలో ఇది నాలుగో వైఫల్యం మాత్రమే. అయితే 2025లో జరిగిన ప్రయోగం (జ61) కూడా ఇంచుమించు ఇలాంటి కారణంతోనే విఫలం కావడం ఆందోళన కలిగించే అంశం. రాకెట్ నాజిల్ లో సమస్య ఉందా లేక ఒత్తిడిలో తేడా వచ్చిందా అన్న కోణంలో ఇస్రో శాస్త్రవేత్తలు ఇప్పటికే విచారణ ప్రారంభించారుఅంతరిక్ష ప్రయోగాలు అత్యంత కఠినమైనవిక చిన్న పొరపాటు జరిగినా మొత్తం మిషన్ విఫలమవుతుంది. అయినప్పటికీ, ఇస్రోకు ఇలంటి ఎదురుదెబ్బల నుండి పాఠాలు నేర్చుకుని, రెట్టింపు ఉత్సాహంతో తిరిగి వచ్చే అద్భుతమైన చరిత్ర ఉంది. త్వరలోనే లోపాలను సరిదిద్దుకుని భారత్ అంతరిక్ష రంగంలో మరిన్ని విజయాలు సాధిస్తుందని ఆశిద్దాం.

# ఏపీ ఎక్సైజ్ పాలసీలో కీలక మార్పులు వారికి పండగే

**అమరావతి, జనవరి 13:** ఏపీ ఎక్సైజ్ పాలసీల రాష్ట్ర ప్రభుత్వం పలు ముఖ్యమైన మార్పులు చేసింది. బార్ల వ్యాపారులకు ఊరటనిచ్చేలా బార్లపై విధించిన అదనపు రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్‌ను పూర్తిగా రద్దు చేసింది. 2019 నవంబర్ నుంచి బార్లపై ఉన్న ప్రత్యేక తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది సర్కార్. ఈ మేరకు మంగళవారం.. ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేశ్ కుమార్ మీనా.. జీఓ ఎంఎస్ నంబర్ 24ను జారీ చేశారు.ప్రధాన మార్పులు ఇవే.ఇకపై రిటైల్ షాపులు, బార్ల మధ్య ఒకే మద్యానికి రెండు ధరలు ఉండవు. ధరల్లో సమానత్వం పునరుద్ధరణ. ఏపీఎస్‌బీసీఎల్) డిపోల నుంచి బార్లకు సరఫరా చేసే ఐఎంఎఫ్ఎల్, ఎఫ్ఎల్‌పై అదనపు పన్ను విధింపు ఉండకూడదని ఆదేశం.ఎక్సైజ్ చట్టాల ప్రకారం కొత్త నోటిఫికేషన్ జారీ.2025



బార్ లైసెన్స్ నిబంధనల్లో సవరణలు చేస్తూ నిర్ణయంఈ నిర్ణయం బార్ల వ్యాపారులకు పెద్ద ఊరటగా మారనుంది. ఇలాంటి మార్పులతో బార్ల వ్యాపారులకు గణనీయంగా ఖర్చులు తగ్గే అవకాశం ఉంది. డైరెక్టర్ ఆఫ్ ఎక్సైజ్, డిస్టిలరీస్ కమిషనర్, ఌూాదీజూ అధికారులు ఈ మార్పుల అమలుకు బాధ్యత వహించనున్నారు. ఈ ఉత్తర్వులు నేటి నుంచి(2026 జనవరి 13) నుంచి అమలులోకి వస్తాయి. గతంలో బార్లకు రిటైల్ షాపుల కంటే ఎక్కువ ధరకు మద్యం సరఫరా అవుతుండటం వల్ల వ్యాపారంలో ఇబ్బందులు ఎదురవుతున్న పరిస్థితి తలెత్తేది. ఇప్పుడు ధరల సమానత్వంతో బార్లకు బిగ్ రిలీఫ్ అనే చెప్పుకోవచ్చు.

# ఏపీ మెడికల్ కౌన్సిల్ కీలక నిర్ణయం డాక్టర్లకూ వాట్సాప్ సేవలు

**అమరావతి, జనవరి 13:** ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ కీలక నిర్ణయం తీసుకుంది.రాష్ట్రవ్యాప్తంగా వైద్యులకు ఉపయోగకరంగా ఉండేలా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సేవలను ప్రారంభించింది. వైద్యులు తమ రిజిస్ట్రేషన్లు, రెన్యువల్స్, ఇతర కౌన్సిల్ సేవల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, కృత్రిమ మేధ ఆధారంగా పనిచేసే వాట్సాప్ సేవలను అందుబాటులోకి తెచ్చింది.సోమవారం సచివాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారికంగా ఈ సేవలను ప్రారంభించారు.డాక్టర్లు 9030999616 నంబర్‌కు మెసేజ్ చేయటం ద్వారా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా ఈ సేవలను పొందవచ్చు. దీని ద్వారా 10 రకాల సేవలు అందుబాటులో ఉంచారు. నూతన రిజిస్ట్రేషన్లు, సర్టిఫికేట్ పునరుద్ధరణ, అవసరమైన పత్రాల వివరాలు, స్లాట్ బుకింగ్, క్రెడిట్ పాయింట్ల వంటి మొత్తం 10 రకాల సేవలు అందించనున్నారు. మరోవైపు కేవలం టెక్స్ట్ మెసేజ్‌లే కాకుండా, వైద్యులకు సులభంగా అర్థమయ్యేలా వివరణాత్మక వీడియోలు, ప్రశ్నలు, జవాబుల



ఫార్మాట్‌లో సమాచారాన్ని పొందుపరిచారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఏపీ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ శ్రీహరి రావు.. ప్రస్తుతం కౌన్సిల్‌లో సుమారు1.3 లక్షల మంది వైద్యులు నమోదై ఉన్నారని వెల్లడించారు. వీరికి సేవలను మరింత వేగవంతం చేసేందుకు ఈ ఏఐ ఆధారిత వాట్సాప్ సేవలు తెచ్చినట్లు వెల్లడించారు. అలాగే రెన్యువల్ ప్రక్రియను డీసెంట్రలైజ్ చేసి.. జిల్లా స్థాయి సెంటర్లలో అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. మాండేటరీ క్రెడిట్ పాయింట్లను కూడా తగ్గించామని వివరించారు. మరోవైపు ఈ ఏఐ చాట్‌బాట్ వల్ల వైద్యులకు సమయం ఆదా అవ్వడమే కాకుండా.. 24 గంటలూ నమ్మకమైన సమాచారం అందుబాటులో ఉంటుందని అధికారులు వెల్లడించారు.మరోవైపు ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ రాష్ట్రంలో వైద్యుల రిజిస్ట్రేషన్, వైద్య విద్య ప్రమాణాలను పర్యవేక్షించే సంస్థ, వైద్యులు సరైన ప్రమాణాలతో సేవలు అందించేలా చూస్తూ ఉంటుంది, ఆరోగ్య సంరక్షణను ప్రోత్సహిస్తుంది, అలాగే వైద్యులకు జిల్లా స్థాయిలో రిజిస్ట్రేషన్, రెన్యువల్ వంటి సేవలను అందిస్తుంది. ఏపీలో వైద్య సేవలు అందించే వైద్యులందరూ ఇక్కడ రిజిస్టర్ చేసుకోవాలి.జవీజు క్రెడిట్ పాయింట్లు, వాటికి సంబంధించిన నిబంధనలను అమలను ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ పర్యవేక్షిస్తూ ఉంటుంది. వైద్యులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటుంది, అవసరమైతే వారి లైసెన్స్‌లను సస్పెండ్ చేస్తుంది.

# ప్రభుత్వ లాంఛనాలతో గుండ అప్పల సూర్యనారాయణ అంత్యక్రియలు

**శ్రీకాకుళం, జనవరి 13 :** మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నాయకులు గుండ అప్పల సూర్యనారాయణ తుదిశ్వాస విడిచారు. తలకు గాయం కావడంతో చికిత్స పొందుతూ ఆయన సోమవారం కన్నుమూశారు. ఆ మృతిపై ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు.అంత్యక్రియలకు హాజరు కావాలి.సూర్యనారాయణ అంత్యక్రియలకు టీడీపీ నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలు హాజరు కావాలని సీఎం ఆదేశించారు. ఈ క్రమంలోనే వారి కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు సీఎం చంద్రబాబు. ఈ సందర్భంగా సూర్యనారాయణతో తనకు ఉన్న అనుబంధాన్ని సీఎం గుర్తు చేసుకున్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్నా.. ఎప్పుడూ ఆయన సాధారణ జీవితం గడిపారని కొనియాడారు. నిజాయితీగా ఎంతో ఆదర్శవంతమైన రాజకీయాలు చేసిన సూర్యనారాయణ అందరికీ ఆదర్శమని కీర్తించారు. టీడీపీకి సూర్యనారాయణ చేసిన సేవలు ఎప్పుడూ మరిచిపోమని, వారి కుటుంబంపై తనకు అత్యున్నత గౌరవం ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.




# దుర్గమ్మ భక్తులకు గుడ్‌న్యూస్ ఇక నుంచి ఆన్‌లైన్ ద్వారా సేవలు

**విజయవాడ, జనవరి13 :** ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ ఆలయానికి వచ్చే భక్తులకు మరింత సౌకర్యం కల్పించే దిశగా దేవాదాయ శాఖ మరో కీలక నిర్ణయం తీసుకుంది. భక్తుల కోసం ఆన్‌లైన్ సేవలను అధికారికంగా ప్రారంభించింది. దర్శన టిక్కెట్లు, సేవా పూజలు, ప్రసాదం, వసతి గదుల బుకింగ్ వంటి అనేక సేవలను ఇకపై ఆన్‌లైన్ ద్వారా పొందవచ్చని తెలిపింది. క్యూలైన్లలో వేచి ఉండే సమయాన్ని తగ్గించడమే లక్ష్యంగా ఈ డిజిటల్ సేవలను ప్రవేశపెట్టినట్లు దేవాదాయ శాఖ పేర్కొంది. నగదు రహిత చెల్లింపులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఏపీ ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టిందని వెల్లడించింది. 'మన మిత్ర' వాట్సాప్ సేవలు ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. వాట్సాప్ నంబర్ 9552300009ను వినియోగించుకోవాలని సూచించింది. దర్శనం, ప్రసాదం, పూజా సేవల వివరాలు వాట్సాప్ ద్వారా అందుబాటులో ఉంటాయని తెలిపింది. అధికారిక వెబ్‌సైట్ ద్వారా ముందస్తు బుకింగ్ సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించింది. భక్తులు తమకు కావాల్సిన సంప్రదించాలని సూచించింది.శీఘ్ర దర్శనం, ప్రత్యేక దర్శనం టిక్కెట్లు ఆన్‌లైన్‌లో లభ్యమవుతాయని వెల్లడించింది .ఆర్జిత సేవలు.అమ్మవారికి నిర్వహించే ఆర్జిత సేవలు ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా పొందవచ్చని చెప్పుకొచ్చింది. దేవస్థాన వసతి గదుల కేటాయింపు ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకోవచ్చని తెలిపింది. ఇంద్రకీలాద్రి ప్రాంగణంలో ప్రత్యేక డిజిటల్ కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. ఌ= కోడ్, కార్డ్, నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లింపుల సౌకర్యం కల్పిస్తున్నట్లు స్పష్టం చేసింది. దళారులను నమ్మవద్దని దేవస్థానం అధికారులు హెచ్చరించారు. ప్రభుత్వం కల్పించిన అధికారిక సేవలనే వినియోగించుకోవాలని దేవస్థానం అధికారులు విజ్ఞప్తి చేశారు.



# బీ అలర్ట్.. ఆ ప్లాట్లు కొన్నవారికి రెరా వార్నింగ్!

**అమరావతి, జనవరి 13:** ఆంధ్రప్రదేశ్ రెరా (రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథరిటీ) వెంచర్ డెవలపర్లకు, ప్లాట్ల కొనుగోలుదారులకు కీలక సూచనలు చేసింది. రెరాలో ఇప్పుటి వరకు నిర్మాణదారులు, డెవలపర్లు, కొనుగోలుదారులు వారి ప్రాజెక్టులను నమోదు చేసుకోకపోతే వెంటనే నమోదు చేసుకోవాలని ఏపీ రెరా ఛైర్మన్ శివారెడ్డి సూచించారు.రెరా అనుమతి లేని వెంచర్‌లో ప్లాట్లు, ఫ్లాట్‌లు కొని వినియోగదారులు నష్టపోవద్దని సూచించారు. 2019లో ప్రభుత్వం మారడం, కరోనా పరిణామాల వల్ల చాలా మంది నిర్మాణదారులు, డెవలపర్లు, కొనుగోలుదారులు రెరాలో వారి ప్రాజెక్టులను నమోదు చేసుకోలేదని అన్నారు. అలాంటివారికి మార్చి 31 వరకు అవకాశం కల్పించామని తెలిపారు. క్వార్టర్లీ అప్డేట్స్ సకాలంలో దాఖలు చేయని డెవలపర్లకు కూడా 50 శాతం పెనాల్టీపై దాఖలు చేసే అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు.అథరిటీలో తమ ప్రాజెక్టులను నమోదు చేసుకోని వారు కనీసం ప్రకటనలు ఇవ్వడం గానీ, విక్రయించడంగానీ, అగ్రిమెంట్ చేసుకోవడం గానీ చేయకూడదని స్పష్టంగా పేర్కొన్నారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపైన ప్రాజెక్టు వ్యయంలో 10 శాతం పెనాల్టీ విధిస్తామని ఛైర్మన్ శివారెడ్డి హెచ్చరించారు. డాక్యుమెంటేషన్ అంతా రెరా వెబ్‌సైట్‌లో చేసుకోవచ్చున్నారు. నూతన రెరా కమిటీ ఏర్పాటై నాలుగు నెలలు అయిన సందర్భంగా కొనుగోలుదారుల ప్రయోజనాలే లక్ష్యంగా ఉమ్మడి 13 జిల్లాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ నెల 28, 29 తేదీల్లో కడపలో అవగాహన సదస్సు నిర్వహిస్తామన్నారు.




# సంక్రాంతి వేళ మందుబాబులకు షాక్ మద్యం ధరలు భారీగా పెంపు



**అమరావతి, జనవరి 13:** సంక్రాంతి పండుగ వేళ ఏపీ ప్రభుత్వం షాకిచ్చింది. మద్యం ధరలను భారీగా పెంచేసింది. అన్ని రకాల మఅబశ్రీశ్రీద్యం బాటిళ్లపై రూ.10.. రిటైలర్ల మార్జిన్‌లో 1 శాతం పెంచింది. ఈ మేరకు సోమవారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది.కాగా, ఈ పెంపు ఐఎంఎఫ్ఎల్, ఫారిన్ లిక్కర్‌కు వర్తిస్తుందని అధికారులు తెలిపారు. రూ.99 ధరలో లభించే కొన్ని బ్రాండ్లు, బీరు, వైన్, రెడీ టు డ్రింక్స్‌పై మాత్రం ధరల పెంపు వర్తించదని స్పష్టంచేశారు. అలాగే బార్లపై విధిస్తున్న రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్‌ను ఏపీ ప్రభుత్వం రద్దు చేసింది.


TO-DAY TELANGANA Telugu News Paper
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం

# బ్రిక్స్ సారథిగా ప్రపంచ సంక్షేమమే మా లక్ష్యం



**న్యూఢిల్లీ, జనవరి 13:** ఈ ఏడాది బ్రిక్స్ కూటమి సారథిగా ప్రపంచ సంక్షేమానికి తొలి ప్రాధాన్యం ఇస్తామని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ వెల్లడించారు. కూటమిలోని అన్ని దేశాలను కలుపుకొని ప్రపంచ సంక్షేమానికి ప్రభావవంతంగా కృషి చేస్తామన్నారు. 2026 సంవత్సరం నాటికి బ్రిక్స్ కూటమి ఏర్పాటై 20 ఏళ్లు గడిచాయని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవధిలో ప్రపంచ ప్రధాన మార్కెట్లు, వికసిత ఆర్థిక వ్యవస్థల మధ్య సహకార భావనను పెంపొందించే వేదికగా బ్రిక్స్ నిలిచిందన్నారు. మంగళవారం 'బ్రిక్స్ - 2026' లోగో, అధికారిక వెబ్‌సైట్లను జై శంకర్ ప్రారంభించారు. 'అందరికీ వికాసం' అనే లక్ష్యంతో ఈసారి బ్రిక్స్ సదస్సు జరుగుతుందన్నారు. గత రెండు దశాబ్దాల వ్యవధిలో బ్రిక్స్ కూటమి అజెండా, సభ్యత్వాలు గణనీయంగా పెరిగాయని ఆయన గుర్తు చేశారు. మారుతున్న అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగా స్పందిస్తూ, ప్రజా కేంద్రక వికాసంపై ఫోకస్ చేస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. బ్రిక్స్ కూటమిలోని దేశాలు ఆచరణాత్మక సహకార భావనతో సంప్రదింపులు జరుపుతూ పురోగమిస్తున్నాయన్నారు.

# బంగ్లాదేశ్‌లో దారుణం పోలీస్ కస్టడీలో ప్రముఖ సింగర్ మృతి




**బంగ్లాదేశ్:** బంగ్లాదేశ్‌లో దారుణం చోటు చేసుకుంది. ప్రముఖ సింగర్, మ్యూజిక్ డైరెక్టర్ ప్రొలాయ్ చకి.. పోలీస్ కస్టడీలో అనుమానాస్పద స్థితిలో కన్నుమూశారు. పోలీసుల నిర్లక్ష్యం కారణంగానే ఆయన చనిపోయినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా పార్టీకి చెందిన కీలక నేతల్లో ప్రొలాయ్ ఒకరు. హిందూ రాజకీయ నాయకుడిగా ఆయనకు మంచి పేరుంది. అవామీ లీగ్ పబ్న జిల్లా యూనిట్‌కు కల్చరల్ ఎఫైర్స్ సెక్రటరీగా పని చేశారు. 2024లో చోటు చేసుకున్న బాంబు బ్లాస్ట్ కేసుతో సంబంధం ఉందని ఆరోపిస్తూ పోలీసులు ప్రొలాయ్‌ని అరెస్ట్ చేశారు. అప్పటి నుంచి ఆయన పోలీస్ కస్టడీలో ఉన్నారు.ప్రొలాయ్ కుటుంబ సభ్యులు చెబుతున్న దాని ప్రకారం.. హై బీపీ, డయాబెటిస్, గుండె జబ్బులతో బాధపడుతున్న ఆయన జైలుకు వెళ్లిన తర్వాత నరకం చూశారు. జైలు అధికారులు ప్రొలాయ్ ఆరోగ్యం గురించి పట్టించుకోలేదు. సరైన వైద్యం కూడా చేయించలేదు. దీంతో సమస్యలు తీవ్రమయ్యాయి. గురువారం ఆయన ఆరోగ్యం బాగా దెబ్బతింది. జైలు అధికారులు పబ్న సదర్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ప్రొలాయ్ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడకపోవటంతో అక్కడి వైద్యులు శుక్రవారం రాత్రి రాజ్‌షాహీ మెడికల్ కాలేజీకి రెఫర్ చేశారు. రాజ్‌షాహీ మెడికల్ కాలేజీలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో ప్రొలాయ్ చనిపోయారు.ప్రొలాయ్ మరణంపై ఆయన కొడుకు మీడియాతో మాట్లాడుతూ.. 'ఆగస్టు 4వ తేదీన చోటు చేసుకున్న హింసకు సంబంధించి మా నాన్నపై ఎలాంటి కేసు నమోదు కాలేదు. తర్వాత బాంబ్ బ్లాస్ట్ కేసుతో సంబంధం ఉందంటూ అరెస్ట్ చేసి తీసుకెళ్లిపోయారు. మా నాన్నకు చాలా కాలం నుంచి డయాబెటిస్, గుండె జబ్బు ఉంది. జైల్లో ఆయన ఆరోగ్య పరిస్థితి క్షీణించింది. ఆ విషయం గురించి పోలీసులు అధికారికంగా మాకు సమాచారం ఇవ్వలేదు. ఆస్పత్రికి తీసుకెళ్లిన తర్వాత వేరే వాళ్లు చెబితే మాకు తెలిసింది. వెంటనే అక్కడికి వెళ్లాము. అక్కడ కూడా ఆయనకు సరైన వైద్యం అందలేదు. దీంతో ప్రాణాలు కోల్పోయారు' అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు.

# అమెరికాను ఎలా ఎదుర్కోవాలో మాకు తెలుసు ఇరాన్ అగ్రనేత వార్నింగ్



**అమెరికా:** ఆర్థిక సంక్షోభం, అంతర్గత తిరుగుబాటు సమస్యలతో సతమతమవుతున్న ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో పిడుగు వేశారు. ఇరాన్‌తో వాణిజ్యం చేసే దేశాలపై 25 శాతం సుంకాలను విధిస్తామని హెచ్చరించారు. అమెరికా జోక్యం, ట్రంప్ హెచ్చరికలపై ఇరాన్ సుప్రీం లీడర్ ఆయుతొల్లా ఖమేనీ తాజాగా స్పందించారు. అమెరికాకు వార్నింగ్ ఇస్తూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు 'శత్రువుల ముందు తలొగ్గేది లేదని గతంలో పలుసార్లు చాటి చెప్పాం. ఇప్పటికైనా అమెరికా మోసపూరిత చర్యలకు దూరంగా ఉండాలి. మా దేశానికి ద్రోహం చేస్తున్న కిరాయి మూకలపై ఆధారపడడం మానెయ్యాలి. ఇరాన్ చాలా బలమైన, శక్తివంతమైన దేశం. శత్రువు గురించి మాకు తెలుసు. వారిని ఎలా ఎదుర్కోవాలో మాకు తెలుసు. వారిని ఎదుర్కోవడానికి మేం ఎల్లప్పుడూ సిద్ధంగానే ఉంటాం' అని ఖమేనీ పోస్ట్ చేశారు.ప్రజలు చేస్తున్న నిరసనలు హింసాత్మకంగా మారడంతో ఇరాన్‌పై సైనిక చర్యను చేపట్టడం గురించి అమెరికా ఆలోచిస్తోంది . ఇరాన్‌పై వైమానిక దాడులు చేయడం ఒక ఆప్షన్‌గా ఉందని ట్రంప్ యంత్రాంగం ఇటీవల ప్రకటించింది. అలాగే ఇరాన్‌తో వాణిజ్యం చేసే దేశాలపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్టు తాజాగా ట్రంప్ ప్రకటించారు. ఇరాన్‌తో వాణిజ్యం చేసే దేశాల్లో చైనా, తుర్కియే, యూఏఈ, భారత్ ముందు వరుసలో ఉన్నాయి.

# వివేకా హత్య కేసుపై సుప్రీం కోర్టులో మరోసారి వాయిదా




**న్యూఢిల్లీ, జనవరి 13:** మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో విచారణ ఈనెల 20కి వాయిదా పడింది. ఈ కేసులో తదుపరి దర్యాప్తుపై సీబీఐ కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ వివేకా కుమార్తె సునీతారెడ్డి సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. వివేకా హత్య కేసులో పరిమితంగా, పాక్షికంగా సీబీఐ దర్యాప్తునకు ట్రయల్ కోర్టు అనుమతించిన విషయం తెలిసిందే. దీంతో కోర్టు తీర్పును సవాలు చేస్తూ సునీతా రెడ్డి సుప్రీంను ఆశ్రయించారు.ట్రయల్ కోర్టు పాక్షికంగా మాత్రమే సీబీఐ దర్యాప్తునకు అనుమతి ఇవ్వడం, కేవలం ఇద్దరి పాత్రలపై మాత్రమే విచారణ జరపాలని ఆదేశించడం వంటి అంశాలను.. సునీత తన అప్లికేషన్‌లో వెల్లడించారు. గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా ట్రయల్ కోర్టు విచారణ జరపలేదని, తాము లేవనెత్తిన అంశాలకు విరుద్ధంగా పాక్షిక ఆదేశాలు ఇచ్చారని సునీత పిటిషన్‌లో పేర్కొన్నారు.గతంలో సీబీఐ విచారణ కొనసాగించే అంశంపై మూడు నెలల్లో తగిన నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టుకు.. సుప్రీం ధర్మాసనం ఆదేశించిన సంగతి తెలిసిందే. అయితే ఆ ఆదేశాలను పాటించకుండా ట్రయల్ కోర్టు పాక్షిక ఆదేశాలు ఇవ్వడం సరికాదని సునీత తరపు న్యాయవాది సుప్రీం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో సునీత దాఖలు చేసిన అప్లికేషన్‌ను సుప్రీం కోర్టు విచారణ జరిపి, తదుపరి విచారణను వచ్చే మంగళవారానికి (జనవరి 20) వాయిదా వేసింది.

# ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోంది త్రివిధ దళాల సమన్వయానికి ఇది నిదర్శనం



**పహల్గాం :** పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ త్రివిధ దళాల సమన్వయానికి నిదర్శనమని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది తెలిపారు. స్పష్టమైన రాజకీయ ఆదేశాలు, పూర్తి స్వేచ్ఛతోనే ఈ ఆపరేషన్ అమలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. మంగళవారం దిల్లీలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతూనే ఉందని స్పష్టం చేశారు.జాతీయ స్థాయిలో సహకార'ఆపరేషన్ సిందూర్ సమయంలో చర్యలు తీసుకోవడానికి లేదా ప్రతిస్పందించడానికి సాయుధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఉంది. భవిష్యత్‌లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు ఎదురైనా వాటిని సమర్థవంతంగా ప్రతిస్పందిస్తాయి. ఆపరేషన్ సిందూర్? కొనసాగుతోంది. ఈ ఆపరేషన్‌లో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు , ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు, పౌర సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వాలు, అలాగే హోం మంత్రిత్వ శాఖ, రైల్వేలు తదితర శాఖలు కీలక పాత్ర పోషించాయి' అని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది ప్రశంసించారు. వ్యూహాత్మక అంచనాల్లో మార్పుపహల్గాం ఉగ్రదాడి అనంతరం, అత్యున్నత స్థాయిలో తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలనే నిర్ణయం తీసుకున్నట్లు ఆర్మీ చీఫ్ తెలిపారు. మే 7న కేవలం 22 నిమిషాల్లో ప్రారంభమైన ఆపరేషన్, మే 10 వరకు 88 గంటల పాటు సాగిందని వివరించారు. 'ఈ ఆపరేషన్ ద్వారా ఉగ్రవాద మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయడం, లోతైన లక్ష్యాలపై దాడులు, శత్రు దేశాల అణు బెదిరింపుల ప్రచారాన్ని ఖండించడం వంటి కీలక విజయాలు సాధించాం. మొత్తం 9 లక్ష్యాల్లో ఏడింటిని భారత సైన్యం పూర్తిగా ధ్వంసం చేసింది. అనంతరం పాకిస్థాన్ నుంచి వచ్చిన చర్యలకు సమతుల్యమైన ప్రతిస్పందన ఇవ్వడంలో సైన్యం కీలక పాత్ర పోషించింది ' అని జనరల్ ద్వివేది తెలిపారు. 2025లో 31 మంది ఉగ్రవాదులను నిర్మూలించినట్లు ఉపేంద్ర ద్వివేది తెలిపారు. వారిలో 65శాతం మంది పాకిస్థాన్?కు చెందినవారని అన్నారు. వీరిలో పహల్గాం దాడికి పాల్పడిన ముగ్గురు నిందితులు ఆపరేషన్ మహాదేవ్?లో చంపేసినట్లు చెప్పారు.ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సాయుధ ఘర్షణల్లో గణనీయమైన పెరుగుదల కనిపించిందని ద్వివేది పేర్కొన్నారు. సిద్ధంగా ఉన్న దేశాలే విజయం సాధిస్తాయి అనే వాస్తవాన్ని ఈ పరిస్థితులు గుర్తు చేస్తున్నాయని అన్నారు. భద్రతా సవాళ్లను ఎదుర్కోవడంలో భారత్ సైనిక సంసిద్ధతను ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రపంచానికి చాటిందని పేర్కొన్నారు. అలాగే ఈశాన్య సరిహద్దులో పరిస్థితులు స్థిరంగానే ఉన్నాయని తెలిపారు. అయితే అప్రమత్తంగా ఉండటం కీలకమని అన్నారు. చైనా సరిహద్దులోని భారత మోహరింపులు బలంగా ఉన్నాయని చెప్పారు. అలాగే జమ్ముకశ్మీర్‌లో పరిస్థితులు సున్నితంగా ఉన్నా, ప్రస్తుతం అవి నియంత్రణలోనే ఉన్నాయన్నారు. ఇక 'జాయింట్‌నెస్, ఆత్మనిర్భరత, ఇన్నోవేషన్ల ఆధారంగా చేపట్టిన సంస్కరణ వల్ల 2025లో భారత్ సైన్యం గణనీయమైన పురోగతి సాధించిందని తెలిపారు.

# జననాయగన్ సినిమాను అడ్డుకోవడం అంటే తమిళ సంస్కృతిపై దాడి చేసినట్టే: రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, జనవరి 13:** తమిళ అగ్రనటుడు, టీవీకే అధినేత విజయ్ చివరి సినిమాగా తెరకెక్కిన 'జననాయగన్ విడుదల ఆగిపోవడంపై కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ స్పందించారు. 'జననాయగన్ సినిమాకు సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోం దన్నారు. ఈ మేరకు విజయ్ సినిమాకు ఆయన మద్దతు ప్రకటించారు. 'జననాయగన్‌ను అడ్డుకోవడం అంటే తమిళ సంస్కృతి మీదే దాడి చేయడమే అని స్పష్టం చేశారు. మంగళవారం విషయంపై కేంద్ర ప్రభుత్వంపై, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. తమిళుల గొంతును ఎవరూ నొక్కలేరని హెచ్చరించారు."కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తీరు సరిగా లేదు. 'జననాయగన్ సినిమాను అడ్డుకోవ డానికి వారు ప్రయత్నిస్తున్నారు. ఇది కచ్చితంగా తమిళ సంస్కృతి పై దాడి. మిస్టర్ మోదీ, మీరు తమిళ ప్రజల గొంతును అణచివే యలేరు. మీ ప్రయత్నాలు ఎప్పటికీ ఫలించవు"- రాహుల్ గాంధీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేతఅసలు వివాదం ఏంటివిజయ్ హీరోగా నటించిన 'జననాయగన్ చిత్రం విడుదలకు సిద్ధమైంది. అయితే సెన్సార్ బోర్డు దగ్గర దీనికి బ్రేకులు పడ్డాయి. ఈ సినిమాలో కొన్ని దృశ్యాలు మతపరమైన మనోభావాలను దెబ్బతీ సేలా ఉన్నాయని సీబీఎఫ్‌సీ అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో సినిమాకు సర్టిఫికెట్ జారీ ప్రక్రియను నిలిపివేసింది. ఇది విజయ్ అభిమానుల్లో, చిత్ర యూనిట్‌లో ఆందోళన రేకెత్తించింది.కోర్టుల చుట్టూ సినిమా రీల్‌సెన్సార్ బోర్డు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ చిత్ర నిర్మాతలు న్యాయపోరాటానికి దిగారు. ఈ వ్యవహారం మలుపుల మీద మలుపులు తిరుగుతోంది. మొదట నిర్మాతలు మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ సింగిల్ జడ్జి బెంచ్ విచారణ జరిపింది. సినిమాకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. వెంటనే 'యూ/ఏ 16o' సర్టిఫికెట్ జారీ చేయాలని సెన్సార్ బోర్డును ఆదేశించింది. అయితే, ఈ తీర్పుపై మద్రాస్ హైకోర్టు డివిజన్ బెంచ్ (ద్విసభ్య ధర్మాసనం) స్టే విధించింది. జనవరి 9, 2026న వెలువడిన ఈ ఉత్తర్వులతో సినిమా సర్టిఫికెట్ ప్రక్రియ మళ్లీ ఆగిపోయింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఆదేశాలను పక్కనపెట్టింది.సుప్రీం మెట్లెక్కిన నిర్మాతలుహైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పుతో షాక్ తిన్న 'జననాయగన్ నిర్మాతలు ఇప్పుడు దేశ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. వారు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మద్రాస్ హైకోర్టు డివిజన్ బెంచ్ జనవరి 9న ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై స్టే విధించాలని కోరారు. అవతలి పక్షం వాదనలు వినకుండానే తక్షణమే స్టే ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును అమలు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. "మా సినిమా విడుదలకు అడ్డంకులు తొలగించండి. హైకోర్టు ఉత్తర్వుల

# అమెరికాలో గ్రీన్‌లాండ్ విలీనం ప్లాన్




**అమెరికా:** అమెరికాలో గ్రీన్‌లాండ్‌ను తమ దేశంలో భాగం చేసుకోవడానికి కొత్త బిల్లు ప్రవేశపెట్టారు. రిపబ్లికన్ కాంగ్రెస్ సభ్యుడు రాండీ ఫైన్ హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ లో "గ్రీన్‌లాండ్ అక్విజిషన్ అండ్ స్టేట్‌హుడ్ యాక్ట్" పేరుతో ఈ బిల్లును పెట్టారు. ఇది అమలులోకి వస్తే గ్రీన్‌లాండ్‌ను భవిష్యత్తులో అమెరికా రాష్ట్రంగా మార్చే అవకాశముంది.ఈ బిల్లు లక్ష్యం ఏమిటంటే, యు.ఎస్. అధ్యక్షుడికి గ్రీన్‌లాండ్‌ను అమెరికాలో విలీనం చేసేందుకు కావాల్సిన చర్చలు, ఒప్పందాలు, చర్యలు తీసుకునే అధికారాన్ని ఇవ్వడం. విలీనం జరిగితే, గ్రీన్‌లాండ్ కూడా అమెరికాలోని అలాస్కా లేదా హవాయి లాగా అధికారిక ప్రాంతం అవుతుంది, తర్వాత రాష్ట్ర హోదాకు అర్హత పొందే దిశగా పనిచేయవచ్చు.అమెరికా దీన్ని ఎందుకు ప్రయత్నిస్తోంది అంటే, ఆర్కిటిక్ ప్రాంతంలో చైనా, రష్యా ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో, సైనికంగా మరియు వ్యూహాత్మకంగా గ్రీన్‌లాండ్ ఎంతో కీలకం. అక్కడి భౌగోళిక స్థానం ఉత్తర అట్లాంటిక్ భద్రతకు, భవిష్యత్ వనరుల కోసం, సైనిక ఆధిపత్యానికి చాలా ముఖ్యం అని అమెరికా నాయకులు చెబుతున్నారు.అయితే గ్రీన్‌లాండ్ మరియు డెన్మార్క్ ఈ ప్రతిపాదనను స్పష్టంగా తిరస్కరించాయి. తమ భూభాగం అమ్మకం లేదా బదలాయింపు అసలు సాధ్యం కాదని, అమెరికా చర్చలు చేయడానికే అవకాశం లేదని డెన్మార్క్ అధికారికంగా ప్రకటించింది. గ్రీన్‌లాండ్ స్వయంప్రభుత్వ ప్రభుత్వం కూడా ప్రజాస్వామ్యంగా తాము ఎలాంటి విలీనం ఆలోచనకు మద్దతు ఇవ్వబోమని చెప్పింది.యూరప్ దేశాలూ అమెకా అడుగు పై తీవ్ర విమర్శలు చేశాయి. గ్రీన్‌లాండ్‌ను అమెరికా బలవంతంగా స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తే అది నాటో అనుబంధంపై ప్రభావం పడుతుందని యూరోపియన్ నేతలు హెచ్చరిస్తున్నారు. భూభాగం ఒప్పందాలు సైనిక ఒత్తిడితో కాదు, పరస్పర అంగీకారంతోనే జరగాలనేది వారి అభిప్రాయం.ప్రస్తుతం ఈ బిల్లు కేవలం ప్రతిపాదన దశలోనే ఉంది. హౌస్ కమిటీలు పరిశీలించిన తర్వాత రిపబ్లిక్ మరియు డెమొక్రట్స్ మద్దతు దొరికితేనే ముందుకు వెళ్లగలదు. వాస్తవానికి ఇది అమలుకు చాలా దూరంలో ఉంది. గ్రీన్‌లాండ్ ప్రజలు, యూరప్ ప్రభుత్వాలు వ్యతిరేకంగా ఉన్న నేపథ్యంలో, ఈ ప్రయత్నం విజయవంతం అవుతుందో లేదో కాలమే నిర్ణయిస్తుంది.

# అరుణాచల్‌లో చైనా గ్రామాలను ఆక్రమిస్తుంటే ఇక్కడ ఆలింగనం చేసుకుంటున్నారు



**'అరుణాచల్ :** చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధి బృందంతో సమావేశమైన బీజేపీ నాయకులపై తీవ్ర స్థాయిలో విరుచుకపడ్డారు కాంగ్రెస్ నేత సుప్రియా శ్రీనాతే. అక్కడ అరుణాచల్ ప్రదేశ్?లో చైనా గ్రామాలను ఆక్రమిస్తుంటే, ఇక్కడ నేతలు ఆలింగనం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. దిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో చైనా కమ్యూనిస్టు నేతలతో సమావేశమైన ఫొటోను ఎక్స్?లో పోస్ట్ చేశారు. వారితో సమావేశమైనా బీజేపీని ప్రశ్నించడంలో మీడియా విఫలమైందని దుయ్యబట్టారు.ఆపరేషన్ సిందూర్ సమయంలో చైనా మన దాయాది పాకిస్థాన్?కు మద్దతు ఇచ్చింది. గల్వాన్? లోయలో మన సైనికులు అమరులయ్యారు. లద్దాఖ్?లో అనేక ప్రాంతాలను చైనా ఆక్రమిస్తోంది. అరుణాచల్ ప్రదేశ్?లోని గ్రామాలను చైనా స్వాధీనం చేసుకుంటుంది. కానీ ఇక్కడ నేతల ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటున్నారు. వీరిద్దరి మధ్య ఉన్న సంబంధం ఏంటి? దేశానికి వ్యతిరేకంగా బీజేపీ ఎందుకు ప్రవర్తిస్తోంది. బీజేపీ- చైనా మధ్య అసలు ఏం రహస్య ఒప్పందం జరిగింది?బీజేపీ కేంద్ర కార్యాలయంలో సమావేశంఅంతక ంముందు దిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో హె సున్ హైయాన్? నేతృత్వంలోని చైనా కమ్యూనిస్ట్ పార్టీ బృందంతో ఆ పార్టీ నేతలు భేటీ అయ్యారు. బీజేపీ తరపున ప్రధాన కార్యదర్శి అరుణ్? సింగ్? హాజరయ్యారు. ఇరు దేశాల నేతలు పలు అంశాలపై చర్చించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను బీజేపీ విదేశాంగ వ్యవహారాల ఇంఛార్జ్? విజయ్? చౌతావాలే సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో తీవ్ర దుమారం రేగింది.

TO-DAY TELANGANA
Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# తెలుగు లోగిళ్లలో భోగి...భాగ్యం!

భారతీయయ సంస్కృతిలో పండగలది విశేష స్థానం. ప్రత ఇపండగకూ పరమార్థం ఉంది. ఇందులో కాలనుగుణంగా పండగలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. భోగి,సంక్రాంతి, కనుమ అన్నవి దక్షిణాయం నుంచి ఉత్తరాయణ ప్రయణానికి సూచికగా గుర్తించాలి. సూర్య గమనం ముందు ఇదో విశేషం.దక్షిణాయనంలో సూర్యుడు రోజు రోజుకి భూమికి దక్షిణం వైపుగా కొద్ది కొద్దిగా దూరమవుతూ దక్షిణ అర్ధగోళంలో భూమికి దూరం అవుట వలన భూమిపై బాగా చలి పెరుగుతుంది. ఈ చలి వాతావరణాన్ని తట్టుకునేందుకు ప్రజలు సెగ కోసం భగ భగ మండే చలి మంటలు వేసుకునేవారు, ఉత్తరాయణం ముందురోజుకి చలి విపరీతంగా పెరగడం ఈ చలిని తట్టుకునేందుకు భగ భగ మండే మంటలు అందరు వేయటం వలన ఈ రోజుకు భోగి అనే పేరు వచ్చిందనే ప్రచారం ఉంది. శాస్త్రీయ కారణాల ప్రకారం, సూర్యుడు దక్షిణయానం కాలంలో భూమికి దూరంగా ఉండటంతో ఉష్ణోగ్రతలు తగ్గి చలి తీవ్రత పెరుగు తుంది. ఈ చల్లని వాతావరణాన్ని తట్టుకునేందుకు, చలి బాధలను తప్పించుకునేందుకు, దక్షిణా యానంలో తాము పడిన కష్టాలు, బాధలను తట్టుకున్నందుకు.. ఉత్తరాయణ కాలంలో సుఖ సంతోషాలను కోరుకుంటూ భోగి మంటలను వేస్తారు. భుగ్ అనే సంస్కృత పదం నుంచి భోగి అనే పదం వచ్చిందని చరిత్ర ద్వారా తెలుస్తోంది. భోగం అంటే సుఖం. పురాణాల ప్రకారం, శ్రీ రంగనాథ స్వామిలో గోదాదేవి లీనమై భోగాన్ని పొందిందని.. దానికి సంకేతంగానే భోగి పండుగ ఆచరణలో వచ్చినట్లు పెద్దలు చెబుతారు. మరో కథనం మేరకు.. శ్రీ మహా విష్ణువు వామనుడి అవతారంలో వచ్చి బలి చక్రవర్తిని పాతాళంలోకి తొక్కింది కూడా భోగి రోజునే. ఇంకోవైపు ఇంద్రుడి పొగరును అణచివేస్తూ గోవర్ధన పర్వతం ఎత్తిన పవిత్రమైన రోజు కూడా భోగి రోజే అని పెద్దలు చెబుతారు. అంతేకాదు రైతుల కోసం ఈశ్వరుడు నందిని భూమికి పంపిన పవిత్రమైన రోజునే భోగి రోజు అని.. అందుకే ఈరోజు భోగి పండుగను జరుపుకుంటారు. జనవరి నెలలో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది కాబట్టి సాధారణంగా చలి మంటలను వేసుకుంటారు. కానీ భోగి మంటలనేవి కేవలం చలి తీవ్రత నుంచి తప్పించుకునేందుకు మాత్రమే కాదు.. ఆరోగ్య ప్రయోజనాల కోసం కూడా వేస్తారు. సంక్రాంతి పండక్కి సరిగ్గా నెలరోజుల ముందు ధనుర్మాసం ప్రారంభమవుతుంది. ఈ సమయంలో ఇంటి ముందు పెట్టిన గొబ్బెమ్మలను పిడకలుగా చేస్తారు. వాటినే భోగి





మంటల్లో వేస్తారు. వీటిని కాల్చడం వల్ల గాలి శుద్ధి అవుతుంది. సూక్ష్మ క్రిములు నశిస్తాయి. మనకు శ్వాసకోశకు సంబంధించిన అనేక రోగాల నుంచి ఉపశమనం లభిస్తుంది. భోగి మంటల్లో పిడకలతో పాటు రావి, మామిడి, మేడి, ఔషధ చెట్ల కలప, ఆవు నెయ్యి వేస్తారు. ఆవు నెయ్యి, ఆవు పిడకలను మంటల్లో వేయడం వల్ల శక్తివంతమైన గాలి విడుదలవుతుంది. అందుకే భోగి మంటలను ప్రతి పలెటూళ్లో విధిగా వేస్తారు. అంతేకాదు ఊళ్లో ఉండే వారందరినీ కులాలకు అతీతంగా అందరినీ ఒకేచోట చేర్చి, ఐక్యమత్యం పెంచడంలో కూడా భోగి ఎంతగానో ఉపయోగపడుతుంది. అంతేకాదు అగ్నిదేవుడిని ఆరాధిస్తూ.. వాయుదేవునికి గౌరవం ఇచ్చినట్టు భోగి పండుగ రోజున సాయంత్రం వేళలో బొమ్మల కొలువు నిర్వహిస్తారు. ఇదే రోజున చిన్నారుల తలపై భోగి పళ్లను పోస్తారు. ఇదే రోజున బదరీ వనంలో శ్రీహరిని పిల్లాడిగా మార్చి దేవతలంతా బదరీ పళ్ల(రేగు పళ్లు)తో అభిషేకం చేశారు. అవే కాలానుగుణంగా వచ్చిన మార్పులో భోగి పళ్లుగా మారాయి. వీటితో పాటు పూలు, శనగలు కూడా కలిపి చిన్నారులపై వేయడం వల్ల వారు ఆయురారోగ్యాలతో వర్థిల్లుతారని చాలా మంది నమ్ముతారు. సంక్రమణ మహాపర్వానికి ముందు రోజుకి ఒక ప్రాధాన్యం ఉంది. దీనికి భోగిపర్వం అని పేరు. అయితే భోగము అనే మాటకు అర్థం ఏమిటంటే అనుభవము అని. ఆనందంగా దేనిని అనుభవిస్తామో లేదా దేనిని అనుభవించడం వల్ల ఆనందం పొందుతామో దానిని భోగము అనాలి. అలాంటి భోగములు అనుభవించవలసిన రోజుని భోగి అంటారు. నిజమైన ఆనందాన్ని అనుభవించడమే నిజమైన భోగం. ఒక్కొక్కరికి ఒక్కొక్కటి ఆనందం. సామాన్యుల ఆనందాలు వేరు. వాళ్ళకి లౌకిక విషయాలు దొరికితే అది భోగం. ఆ విషయంతో విసుగు కలిగితే మరో విషయం లభించాలని. కానీ ఏది లభిస్తే మరి ఇంకేదీ కావాలని అనిపించదో, ఏది పరిపూర్ణమైన ఆనందమో అదే నిజమైన భోగం. అలాంటి భోగం యోగం వల్లనే లభ్యం అవుతుంది. అందుకే యోగులే భోగులు కాగలరు. అలాంటి దివ్య భోగం ఈరోజున అమ్మ గోదాదేవి ఆండాళ్ళమ్మ పొందినది. అదేమిటంటే పరమాత్మ ప్రాప్తి. రంగనాథుని చేపట్టినది. రంగనాథుని అనుగ్రహాన్ని పొందినది. రంగనాథుని సాంగత్యం అనబడేటటువంటి ఆ కైవల్యానందం అనే భోగాన్ని అమ్మ పొందినది కనుక ఈరోజు భోగి అనే పేరు భక్తి సాంప్రదాయం పరంగా నిర్వచించేవారు చెబుతారు. సరిగ్గా ఈ రోజుతో ధనుర్మాసం పూర్తి అవుతున్నది. తర్వాతు రీహ్యా నుంచి మకర మాసం వస్తున్నది సౌరమానం ప్రకారంగా. ఈ ధనుర్మాస వ్రతమంతా ఈరోజు పూర్తీ జరిగి దాని ఫలితంగా అమ్మవారు స్వామియొక్క అనుగ్రహాన్ని పొందినది.భోగి లేదా భోగి పండుగ అనునది ఆంధ్రులు జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ. ఆంధ్రులు పెద్ద పండుగగా జరుపుకునే మూడు రోజుల సంక్రాంతి పండుగలో మొదటిరోజును భోగి అంటారు. చలికాలంలో అత్యంత చలిగా ఉండే రోజు భోగి. ఈ రోజున ఆంధ్రులు మంటలు వేసి చలికాచుకుంటారు, ఈ మంటలనే భోగి మంటలు అంటారు. భోగిమంటలకు ఎక్కువగా తాటిఆకులను ఉపయోగిస్తారు. ఈ ఆకులను భోగికి కొన్ని రోజుల ముందే కొట్టుకొని తెచ్చి భోగిమంటల కొరకు సిద్ధం చేసుకుంటారు. అనేక ప్రాంతాలలో ప్రత్యేకంగా భోగిమంటల కొరకు తాటాకు మోపులను ఇళ్ళవద్దకే తెచ్చి విక్రయిస్తున్నారు. వీటితో పాటు మంటలలో మండగల పనికిరాని పాత వస్తువులను ముందురోజు రాత్రికి సిద్ధం చేసుకుంటారు. తెల్లవారుజామున సాధారణంగా 3 గంటల నుంచి 5 గంటల మధ్యన ఎవరి ఇంటి ముందువారు ఈ మంటలు వేయడం ప్రారంభిస్తారు. పండుగ నెలలో ముగ్గులు ప్రతిరోజు వేస్తారు, కాని భోగి రోజు ముగ్గు ఒక ప్రత్యేకత. రోజు వేసే ముగ్గుల కన్నా ఈ రోజు మరింత అందంగా రంగు రంగుల రంగవల్లికలేస్తారు. భోగి పండుగ రోజు పిల్లలపై భోగి పలు పండ్లు పోసి ఆశీర్వదిస్తారు, అందుచేత ఈ పళ్ళను భోగి పళ్ళు అంటారు, భోగి పళ్ళ ఆశీర్వాదాన్నీ శ్రీమన్నారాయణుడి ఆశీస్సులుగా భావిస్తారు. కొన్ని ప్రాంతాలలో భోగి రోజున రైతులు తమ సాగుభూమికి ఆనవాయితీగా కొంతమేర సాగునీరు పారించి తడి చేస్తారు, ఒక పంట పూర్తయిన తదుపరి మళ్ళీ పంట కొరకు సాగుభూమిలో నీరు పారించడాన్ని పులకేయడం అంటారు, ఆనవాయితీగా భోగి రోజున పులకేయడాన్ని భోగి పులక అంటారు.

## నేటితో ముగియనున్న ధనుర్మాస వ్రతం



### నెలరోజులుగా వైష్ణవాలయాల్లో తిరుప్పావై పఠనం


**తిరుమల,జనవరి13:** సూర్యుడు ఏడాదిలో ప్రతి నెలా ఒక్కో రాశిలో సంచరిస్తుంటాడు. సౌరమానం ప్రకారం సూర్యుడు ఏ రాశిలో ఉంటే ఆ నెలను ఆ రాశి పేరుతో పిలుస్తారు. సూర్యుడు ధనస్సు రాశిలో ప్రవేశించి మళ్లీ మకర రాశిలోకి వెళ్లే వరకూ ఉన్న సమయమే ధనుర్మాసం. దక్షిణాయనం దేవతలకు రాత్రి. ఉత్తరాయణం పగలు. ఉత్తరాయణం ముందు వచ్చే ధనుర్మాసం దేవతలకు బ్రాహ్మీ సమయం. సూర్యదేవుడు ధనుస్సురాశిలో ప్రవేశించడంతో మొదలై భోగిపండుగ రోజువరకూ, సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించేంతవరకూ ఉండే మాసం ధనుర్మాసంగా ఆచరించారు. వైష్ణవ సాంప్రదాయంలో అత్యంత పవిత్రమైన మాసం ఇది. అందుకు గత నెల రోజులుగా వైష్ణవాలయాల్లో తిరుప్పావై ప్రవచనాలు సాగాయి. భోగిరోజు గోదా కళ్యాణంతో ధనుర్మాస ఉత్సవాలు ముగుస్తాయి. ఈ మాసమంతా వైష్ణవాలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. గోదాదేవి రచించిన 'తిరుప్పావై' ని ఈ మాసం రోజులు పఠించారు. ముఖ్యంగా కలియుగ వైకుంఠమైన తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఈ నెల రోజులు సుప్రభాతానికి బదులుగా తిరుప్పావైని పఠించారు. అటువంటి పవిత్రమైన ధనుర్మాసంలో శ్రీమహావిష్ణువును 'మధుసూదనుడు' అనే పేరుతో పూజించడం ఆనవాయితీ. శ్రీరగంలో ధనుర్మాస ఉత్సవాలకు ప్రత్యేకత ఉంది. అక్కడి శ్రీరంగనాథుడి కోవెలలో ధనుర్మాస ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ధనుర్మాసం మొత్తం ఇంటి ముందు ఆవుపేడను కలిపిన నీటిని చల్లి బియ్యపుపిండితో అందమైన ముగ్గులు పెట్టి, ముగ్గుల మధ్యలో ఆవు పేడతో చేసి, పసుపు, కుంకుమలు, వివిధ పూలను అలంకరించిన గొబ్బిళ్ళను ఉంచాలి. ఈ విధంగా చేయడం వల్ల కన్యకు మంచి భర్త లభిస్తాడు, సౌభాగ్యం కలకాలం వర్థిల్లుతుంది అని నమ్మకం. గోదాదేవి కల్యాణం, కాత్యాయని, శ్రీవ్రతం చేస్తే సకలశుభాలు కలుగుతాయని భక్తులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. తెల్లవారుజామున నిద్రలేచి భక్తిశ్రద్ధలతో ప్రతిమను తయారుచేసి నారాయణుడి ఆవాహన పూజలు చేస్తారు. రోజూ పూజకు పంచామృత స్నానం, తులసి దళాలతో అర్చన, నైవేద్యాలుగా నెయ్యి, బియ్యం, బెల్లం, మిరియాలు, పెసరపప్పు, పొంగలి, జీలకర్ర వేసి తయారు చేసిన నైవేద్యాన్ని సమర్పించాలి. ధనుర్మాసం ప్రారంభమైన నాటి నుంచి పక్షం రోజులు ఈ నైవేద్యాలను, మిగిలిన పక్షం రోజులు దద్ధోజనాన్ని నైవేద్యంగా సమర్పించాలి. సూత, శౌనకాది మహామునులు వ్రత విధానాన్ని బోధించినట్లు పురాణాలు వెల్లడిస్తున్నాయి. ధనస్సు సంక్రమణం మొదలు మకర సంక్రమణం వరకు వ్రతాన్ని ఆచరిస్తారు. దీనిని కాత్యాయనీ వ్రతంగా కొందరు ఆచరిస్తారు. ధనుర్మాసంలో గోదారంగనాథ స్వామిని ఆరాధించడం మూలంగా సకల శుభాలు కలుగుతాయని భక్తుల నమ్మకం. ఈ మాసంలో పాశురాలను చదవడం వల్ల ఎంతో పుణ్యఫలం లభిస్తోంది. ధనుర్మాస వ్రతం ఆచరించడం వలన చాలా పుణ్యం లభిస్తుందని పండితులు చెబుతున్నారు. మాసం రోజులు భగవంతుడిని ఆరాధించి పుణ్య ఫలాలను పొందాలని పండితులు సూచిస్తున్నారు

## భోగిపళ్లు పోయడం తెలుగువారి ఆచారం

### పిల్లల్లో గ్రహపీడ పోవాలనే భోగి పళ్ల వ్యవహారం

**రాజమహేంద్రవరం,జనవరి13:**తెలుగు ప్రజలు జరుపుకొనే ముఖ్యమైన పండుగ సంక్రాంతి. ఈ పండుగను మూడు రోజుల పాటు ఘనంగా జరుపుకొంటారు. ఈ మూడు రోజుల్లో తొలి రోజును భోగి పండుగగా.. రెండో రోజును మకర సంక్రాంతి పండుగగా.. మూడో రోజును కనుమ పండుగగా పిలుస్తారు. అయితే.. ఈ భోగి పండుగ రోజు ఆచరించే ప్రధానమైన ఆచారాల్లో భోగి మంటలు వేయడమే కాకుండా భోగి పళ్లు పోయడం కూడా ఉంటుంది. భోగి పండుగ రోజు సాయంత్రం పెద్దలు తమ ఇంట్లోని ఐదు లేదా ఆరేళ్లలోపు చిన్నారుల తలపై రేగుపళ్లు పోస్తారు. వీటినే భోగి పళ్లు అంటారు. ఈ భోగి పండ్ల కోసం రేగు పండ్లు, చెరుకు గడలు, బంతిపూల రెక్కలు, చిల్లర నాణెళిలు తీసుకుంటారు. కొన్ని ప్రాంతాల్లో శనగలు, చిటికెడు పసుపు, కొన్ని బియ్యం కూడా కలుపుతారు. ఈ భోగి పండుగ రోజున సాయంత్రం పూట చుట్టుపక్కల ఉండే పెద్దవాళ్లను పిలిచి వారితో పిల్లలకు దిష్టి తీయిస్తారు. గుప్పిట నిండా భోగి పళ్లు తీసుకుని మూడుసార్లు పిల్లల చుట్టూ తిప్పి తలపై పోస్తారు. వాటిని పిల్లలు ఆనందంగా ఏరుకుంటారు.భోగి పీడ తొలగాలంటే శాస్త్రం ఒక ఉపదేశం చేసింది. అదేమిటంటే.. చెరుకు ముక్కలు, రేగు పండ్లు, పైసలు ఈ మూడింటిని కలిపి చిన్న పిల్లల్ని కూర్చోబెట్టి దిగదుడుపు తీసి తలపై నుంచి కిందకి వదిలేస్తారు. ఇలా చేయడం వల్ల భోగి పీడ తొలగిపోయి.. వాళు భోగం అనుభవించడానికి కావల్సిన శక్తిని పొందుతారని నమ్మిక. సాధారణంగా చిన్న పిల్లలకు నర దృష్టి , గ్రహపీడ కలుగుతూ ఉంటుంది. చిన్న పిల్లల తలపై భాగంలో బ్రహ్మరంధ్రం ఉంటుంది.

## విగ్రహా రూపంలో ఉన్న స్వామిని పరిణమాడిన గోదాదేవి




### • నేడు శ్రీరంగంలో అత్యంత వైభవంగా గోదా కళ్యాణం

**శ్రీరంగం,జనవరి13:** తిరుప్పావై, గోదాదేవి కళ్యాణానికి తమిళనాడులోని శ్రీరంగం విశేష ప్రాధన్యం ఉంది. మిగతా కళ్యాణాలతో పోలిస్తే గోదా రంగనాథుల కళ్యాణానికి ఒక విశేషం ఉంది. అన్ని కళ్యాణోత్సవాలతో స్వామికి వైభవం ఉంటే గోదా రంగనాథుల కళ్యాణంలో మాత్రం వైభవం అంతా అమ్మ గోదా దేవికే ఉంటుంది. విష్ణుచిత్తుని కూతరుగా పెరిగిన అమ్మవారు శ్రీరంగనాథుడిని వలచి వరించి స్వామిలో ఐక్యం చెందిన ఇతిహాస పురాణం ఉంది. మిగిలిన దేవతా కళ్యాణోత్సవాలతో పోలిస్తే గోదా రంగనాథుల గోదా కళ్యాణం ప్రత్యేకతకు రెండు కారణాలు ఉన్నాయి. గోదాదేవి అద్భుతమైన వ్రతాన్ని ఆచరించి, ఆ ఆచరించిన దాన్ని మన దాకా ఆచరించేట్టుగా చేసింది అందుకే 'పాడియరుళవల్ల పల్-వళై యాయ్' అని అంటుంటాం. తాను ఆచరించిన దాన్ని ఎంతో కాలం దాక ఆచరించగలిగేట్టుగా ప్రబంధాన్ని అందించింది. అది గోదా దేవి గొప్పతనం. ఇది వరకు ఇలాంటి వ్రతాన్ని గోపికలు చేసారు కానీ వారు తరువాతి వారికి ఏమి అందించలేదు శ్రీకృష్ణుని అనుభవాన్ని పొంది ఊరుకున్నారు. గోదాదేవి నిత్యం ఆచరించి తెలియచేసిన కీర్తనలే తిరుప్పావై పాశురాలుగా ప్రసిద్ది చెందాయి. సీతమ్మ రామచంద్రుణ్ణి వివాహమాడి ఊరుకుంది, పద్మావతి అమ్మవారు శ్రీనివాసున్ని వివాహమాడి ఊరుకుంది, కానీ గోదాదేవి ఒక్కో పాటలో మనం ఏం తెలుసుకోవాలి, ఎలా తెలుసుకోవాలి, ఎలా ఆచరించాలో చెప్పింది. సీతమ్మ కానీ పద్మావతి అమ్మవారు కానీ భగవంతుణ్ణి తనవంటి కదిలే రూపంలోనే వివాహ మాడారు. కానీ గోదా దేవి మానవకన్యగా ఉంటూ విగ్రహ స్వరూపుడైన రంగనాథున్ని వివాహమాడింది. ఆ వైభవమే తిరుప్పావైగా నెలరోజులు సాగిన తరవాత భోగి రోజు గోదాకళ్యాణంతో ముగిస్తారు. తన ఆచరణతో విగ్రహ స్వరూపుడైన భగవంతుణ్ణి కదిలేట్టు చేసుకుంది. ఇదే అమ్మవారి యొక్క గొప్పతనం. మన ఎదురుగుండా కనిపించే విగ్రహాన్ని, అది దైవమని విశ్వసించి, మనం చెప్పినట్లుగా మనం పిలిచినట్లుగా అది కదలగలుగుతుంది, పలకగలుగుతుంది అనే విశ్వాసాన్ని ఆండాళ్ తల్లి నిరూపించి చూపించింది. 'ఉలగనిల్ తోత్రమాయ్ నింద్ర శుడరే తుయిలెరాయ్', అంది అమ్మ అంటే లోకంలో కంటికి కనిపించేట్టుగా విగ్రహరూపంలో ఉండే భగవంతుడా! ఆ విగ్రహ రూపంలో నీ ప్రభావము అనుపమానము, అసమానము అని విశ్వసిస్తున్నాను అని చెప్పి భగవంతుణ్ణి కదిలేట్టు చేసింది. మూడు పనులు చేసి విగ్రహరూపంలో ఉండే భగవంతుణ్ణి కదిలేట్టు చేసింది. అవి కృష్ణమ్ ఉద్భోధ్య, కృష్ణమ్ అధ్యాపయంతి మరియూ 'కృష్ణమ్ బలాత్కృత్య భూంక్తే'. ఆయన ఏమి ఉలకకుండా పడుకుంటే మేల్కొల్పింది. చిన్న పిల్లవాడికి బెత్తం చూపి పాఠం చెప్పినట్లుగా, మనల్ని బాగుచేయడానికి, మనం తెలుసుకోవలసిన విషయాలని మనకి ఆయన ఎట్లా తెలిసేట్టు చేయాలో ఆయనకి పాఠాలు నేర్పింది. అంతే కాదు స్వామి విగ్రహరూపంలో ఉన్నా ఆయన్ని నిర్బంధించి, బంధించి, ఆయన్ని పొందింది. అందుకే ఎక్కడో శ్రీవిల్లిపుత్తూరులో ఆండాళ్ ఉంటే, శ్రీరంగంలో ఉన్న స్వామి స్పందించి అర్చకులని, రాజుని అమ్మని తీసుకురమ్మని ప్రేరేపించి రప్పించుకున్నాడు. విగ్రహంలో ఉన్న స్వామితో వివాహమని తెలియగానే జనాలు తండోపతండాలుగా తరలి వచ్చి ఆశ్చర్యపోయినందుకే ఆ వీధికి చిత్ర వీధి అనే పేరు ఏర్పడిపోయింది. తరువాత వీధి ఉత్తరవీది, అక్కడ ఉన్న స్వామి అమ్మని వివాగమాడి గోదాదేవిని తనలో చేర్చుకున్నాడు. మానవకన్యగా ఉన్న ఆండాళ్ తల్లిని ఉత్సవ మూర్తిగా మలచి తానూ ఉత్సవ మూర్తిగా శ్రీవిల్లిపుత్తూరులో కలిసి ఉన్నాడు. శ్రీరంగనాథున్ని వివాహమాడటంతో సీతారాములకే ఇలవేల్పు అయ్యింది. సీతారాములకి తరువాతి కాలంలో అవతరించినా వారికి ఇలవేల్పు అవడం అమ్మ గొప్పతనం. ఈ సందర్భంగా శ్రీరంగంలో గోదా కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.

TO-DAY TELANGANA
Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం

## సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సహాయ కార్యదర్శిగా యం. ప్రభాకర్ నియామకం

**నియామక పత్రం అందజేసిన సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్**



**సూర్యాపేట, మఠంపల్లి : జనవరి 13** సూర్యాపేట జిల్లా సమాచార హక్కు రక్షణ చట్టం – 2005 జిల్లా సహాయ కార్యదర్శి గా యం. ప్రభాకర్ ను నియమించి, నియామక పత్రం అందించిన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యాలయాలు 'సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు అని. సమాచార హక్కు చట్టం అనేది సామాన్యుడి చేతిలో వజ్రాయుధమని, ప్రతి పౌరుడు అవినీతి రహిత సమాజాన్ని నిర్మించడం కోసం అహర్నిశలు ప్రయత్నించాలని, అలాగే ప్రతి అధికారి పారదర్శకత జవాబుదారితనంతో పని చేయాలని, అలాంటప్పుడే సమ సమాజ నిర్మాణం ఏర్పడుతుందని వారన్నారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడుకొండలుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ.. సమాచార హక్కు చట్టం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామని, గ్రామస్థాయి వరకు ఈ చట్టాన్ని తీసుకు వెళ్తానని అన్నారు.

## పేదల ఇంట్లో వేలుగుతున్న గృహజ్యోతి వెలుగులు

- **ఆరుట్లలో 1700 కుటుంబాలకు గృహజ్యోతి అమలు**
- **ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్**



**రంగారెడ్డి జిల్లా, మంచాల : జనవరి 13:** పేదలకు విద్యుత్ భారాన్ని తగ్గించడానికే ప్రభుత్వం గృహజ్యోతి పథకం తీసుకొచ్చిందని గృహజ్యోతి పథకం ద్వారా లక్షలాది నిరుపేదల ఇంట్లో వెలుగులు నిండుతున్నాయని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ అన్నారు మంగళవారం రోజున తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ శాఖ వారు పేదప్రజలకు అందజేస్తున్న సున్నా బిల్లు ప్రొసిడింగులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించి సామాన్యులపై ఆర్థిక భారం తగ్గించిందని అన్నారు. గ్రామంలో 1700 కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ది పొందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ చెరుకు నర్సింహా, కంబాలపల్లి బుగ్గరాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మేగవత్ లక్ష్మానాయక్, దాసరమోని రమేష్, వెదిరే రమణారెడ్డి, మార సురేష్,అంతటి రాజుగౌడ్, కావలి రమేష్,మానిపాటి వెంకటేష్, ఎన్నిదుల సురేష్, సుంకరి ప్రవీణ్ గౌడ్,మద్దెల బాలరాజు, నూకం బాలరాజు,మంద దనేందర్, నూకం మల్లేష్, ఆర్ల శ్రీకాంత్, మార పర్వతాలు, ఆడెపు మధు, దండ వెంకన్న, విద్యుత్ శాఖ అధికారులు వెంకటేష్, గృహజ్యోతి లబ్దిదారులు ప్రజాగలం భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా కొనసాగుతున్న కొమరం భీం స్మారక గ్రామీణ క్రీడోత్సవాలు




**కొమరం బీమ్ ఆసిఫాబాద్:జనవరి 13** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ మండలంపరిధిలోని కుంటల మానేపల్లి గ్రామంలో జై హనుమాన్, స్ఫూర్తి యూత్ ఆధ్వర్యంలో కొమరం భీం స్మారక గ్రామీణ క్రీడోత్స వాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. క్రీడలను ఆదివాసి మండల అధ్యక్షులు కోరేత తిరుపతి, ఆదివాసి ఉపాధ్యాయ సంఘం మండల నాయకులు తలండి రాములు, క్రీడాకారుల పాల్గొని పలువురు మాట్లాడుతూ క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఈ క్రీడలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల క్రీడాకారులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు..

## అట్టహాసంగా సిఎం కప్-2025 టార్చ్ ర్యాలీ



**సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రం జనవరి 13** మఠంపల్లి మండల కేంద్రంలో ఉన్న ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో 2వ ఎడిషన్ చీఫ్ మినిస్టర్స్ కప్ – 2025 టార్చ్ ర్యాలీని ఎంపీడీవో జగదీష్ కుమార్,తహసిల్దార్ మంగ రాథోడ్ మరియు ఎస్ఐ బాబు కలిసి కాగడ జ్యోతిని వెలిగించి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీయడమే దీని ఉద్దేశమని తెలిపారు.గ్రామ పంచాయతీ స్థాయిలో క్రీడా పోటీలు ఈ నెల 17వ తేది నుండి 22 వరకు జరుగుతాయని అలాగే మండల స్థాయిలో ఈ నెల 28వ తేదీ నుండి 31 వరకు నిర్వహిస్తానని తెలిపారు.ఎంపీడీవో కార్యాలయం నుండి మఠంపల్లి ప్రధాన రహదారి అంబేద్కర్ కూడలి వరకు ఉత్సాహభరితంగా సాగిన ర్యాలీలో పలు గ్రామాల సర్పంచ్ లు,ఎంపీఓ యస్.నవీన్ కుమార్,పంచాయతీ కార్యదర్శులు,క్రీడాకారులు మరియు యువజన నాయకులు,ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ పిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ శివకుమార్ తేజావత్



**గార్ల :జనవరి 13,** : జూబ్లీహిల్స్ లో జరిగిన సమావేశంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు ఆధ్వర్యంలో వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్ ఆదేశాను సారం రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేశ్ ముదిరాజ్ సూచ నలతో రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ శివకుమార్ తేజావత్ ను నియమించరు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం కొన్ని కార్యాలయాల్లో ఆర్టిఐ లు వేసినా కూడా అక్కడుండేటటువంటి అధికారులు నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని ఆర్టిఐ పీసీ దృష్టికి వచ్చిందని, నిర్లక్ష్యంతో వ్యవహరించే అధికారులను చట్టపరిధిలోనే శిక్షించే పనిలో పడతామని తెలిపారు. అవినీతి రహిత సమాజం కోసం నిరం తరం కష్టపడుతున్నటువంటి సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ సైనికులు అందరికీ కూడా సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్రంలో యువకులను చట్టాల పరంగా అవగాహన కల్పించి జిల్లా కమిటీ, అసెంబ్లీ కమిటీలు, మండల కమి టీలు వెయ్యాలని సూచించారు. నూతనంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన డాక్టర్ శివకుమార్ తేజావత్ మా ట్లాడుతూ నాపైన ఇంతటి నమ్మకాన్ని ఉంచి నాకు రాష్ట్రం లోనే గొప్ప భాధ్యత ఇచ్చినటువంటి జాతీయ కమిటీకి జా తీయ ఉ పాధ్యక్షుల వారికి రాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టాలను తగ్గించాలనే సంకల్పంతో పోలీసు శాఖ 'అరైవ్, అలైవ్' ప్రచార కార్యక్రమం

**పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్**




**ఓదెల: జనవరి 13 :** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలంలో రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టాలను తగ్గించాలనే సంకల్పంతో పోలీసు శాఖ 'అరైవ్, అలైవ్' ప్రచార కార్యక్రమాన్ని చేపడుతోంది. రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన కార్యక్రమాన్ని కొలనూరు లో పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ నిర్వహించారు. సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించడమే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. రోడ్డు భద్రత ప్రాముఖ్యతను ప్రతి పౌరుడి మనసులో బలంగా నాటేందుకే అరైవ్, అలైవ్‌ను నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ప్రచార కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షిత డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసి, రోడ్డు భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు, ప్రముఖులు, మీడియా, ప్రజాప్ర తినిధులు, అన్ని ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో రోడ్డు భద్ర తలో తెలంగాణను దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది తమ ధ్యేయమని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, కార్లలో సీటు బెల్టులు పెట్టుకోకపోవడం, వా హనం నడుపుతూ సెల్‌ఫోన్ వాడడం, మద్యం సేవించి నడ పడం, సిగ్నల్ జంప్, స్టాప్ లైన్ దాటడం, హైవేలపై ఆటోల ఓవ ర్ లోడింగ్, ఎడమవైపు నుంచి ఓవర్ టేకింగ్ వంటి ప్రమా దకర అలవాట్లపై ప్రచారంలో ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు.

## యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో సామాజిక భద్రత పథకాల అవగాహన కార్యక్రమం







**నల్లబెల్లి : జనవరి 13:** నల్లవెల్లి మండలంలోని నందిగామ గ్రామంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన వరంగల్. సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరేసి. వారు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన. జీవిత బీమా యోజన. అటల్ పెన్షన్ సుకన్య సమృద్ధి. డిపాజిట్ ల గురించి ఫైనాన్స్ కౌన్సిలర్ టి భాస్కర్ చారి. వరంగల్ సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్స్ సాయికుమార్. రమేష్. హైమావతి. బ్యాంకు మిత్ర. రమేష్. పథకాల గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్లబెల్లి యూనియన్ బ్యాంకు మేనేజర్ నగేష్. హాజరు కావడం జరిగింది. మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకు నుండి తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని సైబర్ నేరాల పట్ల అప్రతం గా ఉండాలని నేరాలకు గురైతే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని కోరారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తదాన శిబిరము వాల్ పోస్టర్ ఆవిష్కరించిన




- **చెన్నూర్ పట్టణ సీఐ పోలినేని దేవేందర్ రావు..**

**మంచిర్యాల : జనవరి 13 :** మాంచెరియల్ జిల్లా లోని చెన్నూర్ మండలం కేంద్రం లో జనవరి 16 శుక్రవారం రోజున ఉదయం 10 గంటలకు, స్థలం ఎస్ ఎస్ ఆర్ ఎ సి ఫంక్షన్ హాల్, జగన్నాథ టెంపుల్ రోడ్డు దగ్గర చెన్నూర్.నిర్వహించబోయే రక్తదాన శిబిరాన్ని రక్త దాతలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చేన్నూరు పట్టణ సిఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూర్ జాడి తిరుపతి , కార్యదర్శి సౌడం శ్రీనివాస్ కోశా ధికారి నిమ్మల సాగర్ ,
బ్లడ్ డొనేషన్ క్యాంప్ చైర్పర్సన్ కప్స్ ప్రతాప్, సింగ్ బ్లడ్ డొనేషన్ క్యా ంపు కో చైర్పర్సన్ బెల్లంపల్లి నాగరాజాగౌడ్, జక్కుల సత్యనారాయణ , బుద్ధారపు ప్రకాష్ బాబు, కొమ్మర నవీన్,రావుల మధుకర్ పాల్గొనరు.

## విద్యుత్ సమస్య ఫిర్యాదు పై స్పందించిన కలెక్టర్

**-24 గంటల్లోనే సమస్య పరిష్కారం...**
**-విద్యుత్ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన దొంగల రాజ్ కుమార్...**



**చెన్నారావుపేట: 13 జనవరి** వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలోని వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ సమస్యపై గ్రామానికి చెందిన దొంగల రాజ్ కుమార్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.గత కొన్ని సంవత్సరాలుగా నిరంతరం విద్యుత్ సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు వెల్లడించారు.వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ మంగళవారం ప్రత్యేక అధికారి నాగ మల్లీశ్వరి ద్వారా సమస్యపై నివేదిక కోరారు. మంగళవారం ఉదయం రైతుల విద్యుత్ సమస్యపై జిల్లా కలెక్టర్, నర్సంపేట డిఈకి నివేదిక పంపిన అధికారిని ప్రధానంగా 25 హెచ్పి ట్రాన్స్ఫార్మర్ ఉండడంతో లోడ్ ఉన్న కారణంగా ఈ సమస్య ఉందని వెంటనే 100 హెచ్పి ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేయాలని సంబంధిత విద్యుత్ అధికారులకు ఆదేశించగా అదే రోజు సంబంధిత విద్యుత్ అధికారులు ట్రాన్స్ఫార్మర్ మార్చి సమస్యను పరిష్క రించారు.ఈ సందర్భంగా ఫిర్యాదు పై వెంటనే స్పంది ంచిన జిల్లా కలెక్టర్ కు, సమస్యను పరిష్కరించిన విద్యుత్ అధికారులకు రైతులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో విద్యుత్ అధికారులు ఏఈ సంపత్, లైన్మెన్ రామచందర్, ఏ ఎల్ ఎం ప్రవీణ్, బుచ్చిబాబు, రైతులు భద్రయ్య, శ్రీనివాస్, బాబు, సారంగం, అశోక్, సాంబయ్య, మల్లయ్య, ముత్యాలు, సూరి, మల్లేష్, రవి, యాకయ్య, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.


## రోడ్డు ప్రమాదాల పట్ల వాహనదారులు జాగ్రత్త వహించాలి: చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి

**-ఉప్పరపల్లి గ్రామంలో అరైవ్, అలైవ్ ప్రచార కార్యక్రమం...**




**చెన్నారావుపేట: 13 జనవరి** వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలం, ఉప్పరపల్లి గ్రామంలో చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో అరైవ్, అలైవ్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులకు, గ్రామ యువకులకు రోడ్డు భద్రత అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: రోడ్డు ప్రమాదల పట్ల వాహనాదారులు జాగ్రత్త వహించాలని, జాగ్రత్తలు పాటించడం ద్వారా మన ప్రాణాలతో పాటు ఎదుటివారి ప్రాణాలను సైతం కాపాడిన వాళ్ళం అవుతామని, సెల్ ఫోన్ డ్రైవింగ్, త్రిబుల్ రైడ్, మద్యం సేవించి వాహనం నడపడం, ఓవర్ లోడ్, అతివేగం వంటిని నిషేధించాలని. సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపడం, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కోరారు.ప్రతి ఒక్కరూ క్షేమమేనా ప్రయాణాన్ని చేసి తమ గమ్యాన్ని సురక్షితంగా చేరుకోవాలని కోరారు.

## రెండో వన్డేలో టీమిండియాలో
# భారీ మార్పులు



● నేడు రాజ్‌కోట్‌లో భారత్, న్యూజిలాండ్‌ల మధ్య రెండో వన్డే ● ఇప్పటికే సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఇండియా

రాజ్‌కోట్‌లో భారత్, న్యూజిలాండ్‌ల మధ్య నేడు జరగనున్న రెండో వన్డే మ్యాచ్ చాలా ప్రత్యేకం. మొదటి మ్యాచ్ గెలిచిన ఇండియా ఇప్పటికే సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఉంది. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలోని భారత జట్టు రెండో మ్యాచ్ కూడా గెలిస్తే, 3 మ్యాచ్‌ల సిరీస్‌లో 2-0తో తిరుగులేని ఆధిక్యాన్ని సాధిస్తుంది. మరో వన్డే మిగిలి ఉండగానే సిరీస్ సొంతం చేసుకుంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో భారత క్రికెట్ టీమ్ మేనేజ్‌మెంట్ పటిష్టమైన, బ్యాలెన్స్‌డ్ టీమిండియా ప్లేయింగ్ ఎలెవెన్‌ను బరిలోకి దించాలని చూస్తోంది. అయితే, రెండో వన్డేకి ముందు భారత జట్టుకు ఒక ఎదురుదెబ్బ తగిలింది. ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ గాయం కారణంగా సిరీస్ నుంచి వైదొలిగాడు. వడోదరలో జరిగిన తొలి వన్డేలో బౌలింగ్ చేస్తుండగా సుందర్‌కు సైడ్ స్ట్రెయిన్ సమస్య వచ్చింది. ఆ తర్వాత మెడికల్ టీం సలహా మేరకు మిగిలిన రెండు మ్యాచ్‌లకు విశ్రాంతి ఇచ్చారు. సుందర్ లేకపోవడం జట్టు కూర్పుపై కొత్త చర్చకు దారితీసింది. వాషింగ్టన్ సుందర్ సిరీస్ నుంచి దూరం కావడంతో భారత జట్టు 26 ఏళ్ల ఆయుష్ బదోనిని వన్డే జట్టులోకి తీసుకుంది. ఇప్పుడు రాజ్‌కోట్‌లో బదోనికి భారత్ తరఫున వన్డేల్లో అరంగేట్రం చేసే అవకాశం లభించనుంది. ఇండియాకు 5వ స్థానంలో పరుగులు చేయగల, బౌలింగ్ లో కూడా సహాయపడే ఆల్ రౌండర్ అవసరం ఉంది. బదోని ఈ విభాగానికి సరిగ్గా సరిపోతాడు. ఆయుష్ బదోని దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణిస్తున్నాడు. విజయ్ హజారే ట్రోఫీ 2025-26లో ఢిల్లీ తరఫున బ్యాట్, బాల్ రెండింటితోనూ సహకరించాడు. రైల్వేస్‌తో జరిగిన మ్యాచ్‌లో కీలక సమయాల్లో వికెట్లు తీసి తన ఆల్ రౌండ్ ప్రతిభను కూడా ప్రదర్శించాడు. అతని వద్ద ఆఫ్ స్పిన్ బౌలింగ్ ఎంపిక ఉంది, ఇది రాజ్‌కోట్ పిచ్‌పై ఉపయోగకరంగా ఉంటుంది. జట్టులో నితీష్ కుమార్ రెడ్డి, ధ్రువ్ జురెల్ వంటి ప్రత్యామ్నాయాలు కూడా ఉన్నాయి. అయితే రెడ్డి ఒక ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్ మరియు జట్టు ఇప్పటికే ముగ్గురు ఫాస్ట్ బౌలర్లతో బరిలోకి దిగే యోచనలో ఉంది. అదే సమయంలో, జురెల్ వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ మరియు బౌలింగ్ చేయడు, ఇది జట్టు సమతుల్యతను దెబ్బతీస్తుంది.

## టీ20ల్లో కొత్త చరిత్ర సృష్టించనున్న
# వైభవ్ సూర్యవంశీ

భారత క్రికెట్‌లో ఇప్పుడు ఎక్కడ చూసినా ఒకే ఒక్క పేరు మార్మోగిపోతుందొ అదే వైభవ్ సూర్యవంశీ. బీహార్‌కు చెందిన ఈ 14 ఏళ్ల కుర్రాడు తన బ్యాటింగ్ విధ్వంసంతో ప్రపంచ క్రికెట్ దిగ్గజాలను సైతం ఆశ్చర్యపరుస్తున్నాడు. ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడి, అతి పిన్న వయసులో సెంచరీ చేసిన ఆటగాడిగా ఇప్పటికే చరిత్ర సృష్టించిన వైభవ్, ఇప్పుడు మరో భారీ ప్రపంచ రికార్డుపై కన్నేశాడు. టీ20 క్రికెట్ చరిత్రలోనే అత్యంత వేగంగా 1000 పరుగుల మైలురాయిని చేరుకోవడానికి అతను కేవలం 299 పరుగుల దూరంలో ఉన్నాడు. ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ తన టీ20 కెరీర్‌లో 18 ఇన్నింగ్స్‌లలో 701 పరుగులు చేశాడు. అతని స్ట్రైక్ రేట్ చూస్తే ఎవరైనా ముక్కున వేలేసుకోవాల్సిందే.. ఏకంగా 204.37 స్ట్రైక్ రేట్‌తో అతను బ్యాటింగ్ చేస్తున్నాడు. ఇప్పటివరకు ఆడిన మ్యాచుల్లో 62 సిక్సర్లు, 53 ఫోర్లు బాదాడు. ఇప్పుడు అతను తన తదుపరి 5 ఇన్నింగ్స్‌లలో 299 పరుగులు సాధిస్తే, ప్రపంచంలోనే అత్యంత వేగంగా 1000 టీ20 పరుగులు పూర్తి చేసిన బ్యాటర్‌గా షాన్ మార్ష్, బ్రాడ్ హాడ్జ్ లతో కలిసి అగ్రస్థానంలో నిలుస్తాడు. ఒకవేళ కేవలం 4 ఇన్నింగ్స్‌లలోనే ఈ పరుగులు చేస్తే, అతను ఈ రికార్డుకు ఏకైక యజమాని అవుతాడు. ప్రస్తుతం టీ20ల్లో అత్యంత వేగంగా 1000 పరుగులు చేసిన రికార్డు ఆస్ట్రేలియా ఆటగాళ్లు షాన్ మార్ష్, బ్రాడ్ హాడ్జ్ (చెరో 23 ఇన్నింగ్స్‌లు) పేరిట ఉంది. వారి తర్వాత మాథ్యూ హేడెన్ (24 ఇన్నింగ్స్‌లు) ఉన్నాడు. భారతీయుల విషయానికి వస్తే, దేవదత్ పడిక్కల్ 25 ఇన్నింగ్స్‌లలో ఈ ఘనత సాధించి టాప్‌లో ఉన్నాడు. ఇప్పుడు వైభవ్ గనుక తన ఫామ్‌ను కొనసాగిస్తే వీరందరి రికార్డులు కనుమరుగవ్వడం ఖాయం. ముఖ్యంగా ఐపీఎల్ 2026 సీజన్ వైభవ్ కెరీర్‌కు అత్యంత కీలకం కానుంది. కేవలం ఐపీఎల్ లేదా దేశీయ క్రికెట్ మాత్రమే కాదు, త్వరలో జరగనున్న ఐసీసీ అండర్-19 ప్రపంచకప్‌లో కూడా వైభవ్ సూర్యవంశీ భారత జట్టులో కీలక ఆటగాడిగా ఉన్నాడు. ఆయుష్ మాత్రే సారథ్యంలో టీమిండియా బరిలోకి దిగుతుండగా, వైభవ్ తన మెరుపు ఇన్నింగ్స్‌లతో భారత్‌కు ఆరోసారి ప్రపంచకప్ అందిస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు. ఇటీవల ఆసియా కప్‌లో కేవలం 32 బంతుల్లోనే సెంచరీ బాదిన వైభవ్, అదే ఊపును కొనసాగిస్తే 1000 పరుగుల ప్రపంచ రికార్డు సాధించడం అతనికి పెద్ద కష్టమేమీ కాదు.



## చరిత్ర సృష్టించేందుకు
# రోహిత్ శర్మ సిద్ధం



భారత క్రికెట్ జట్టు మాజీ సారథి, 'హిట్ మ్యాన్ణ రోహిత్ శర్మ మరో అరుదైన మైలురాయిని అందుకునేందుకు సిద్ధంగా ఉన్నాడు. న్యూజిలాండ్‌తో రాజ్‌కోట్‌లోని నిరంజన్ షా స్టేడియంలో నేడు జరగనున్న రెండో వన్డే ఇంటర్నేషనల్ (మ్యాచ్‌లో రోహిత్ సరికొత్త చరిత్ర సృష్టించే అవకాశముంది. వన్డే ఫార్మాట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో రోహిత్ శర్మ ప్రస్తుతం దూసుకుపోతున్నాడు. ఇప్పటివరకు 280 వన్డేల్లో 272 ఇన్నింగ్స్ ఆడిన రోహిత్, 49.11 సగటుతో మొత్తం 11,542 పరుగులు చేశాడు. ఈ రెండో వన్డేలో రోహిత్ మరో 38 పరుగులు చేస్తే, దక్షిణాఫ్రికా దిగ్గజ ఆల్ రౌండర్ జాక్వెస్ కల్లిస్ (11,579 పరుగులు) రికార్డును అధిగమిస్తాడు. తద్వారా వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన ఎనిమిదవ ఆటగాడిగా రోహిత్ నిలుస్తాడు. కేవలం పరుగులే కాదు, హాఫ్ సెంచరీల విషయంలోనూ రోహిత్ ఒక ముఖ్యమైన మైలురాయికి దగ్గరగా ఉన్నాడు. ఈ మ్యాచ్‌లో రోహిత్ 50 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేస్తే, వన్డేల్లో అత్యధిక సార్లు 50ం స్కోర్లు చేసిన ఆటగాళ్ల జాబితాలో భారత దిగ్గజం రాహుల్ ద్రవిడ్‌తో (95 హాఫ్ సెంచరీలు) సమానంగా ఎనిమిదో స్థానంలో నిలుస్తాడు. ప్రస్తుతం రోహిత్ ఖాతాలో 94 యాభై ప్లస్ స్కోర్లు ఉన్నాయి. ఈ జాబితాలో సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ, రికీ పాంటింగ్ వంటి దిగ్గజాలు రోహిత్ కంటే ముందున్నారు. వడోదరలో జరిగిన మొదటి వన్డేలో రోహిత్ శర్మ 26 పరుగులకే వెనుదిరిగినప్పటికీ, భారత్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించి సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఉంది. అయితే, రాజ్‌కోట్ స్టేడియంలో టీమ్ ఇండియా రికార్డు 2020 నుంచి అంత ఆశాజనకంగా లేదు. ఈ నేపథ్యంలో, రోహిత్ తన వ్యక్తిగత రికార్డులతో పాటు జట్టుకు సిరీస్ విజయాన్ని అందించాలని అభిమానులు కోరుకుంటున్నారు. న్యూజిలాండ్‌తో రెండో వన్డేకు భారత జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, ఎల్ రాహుల్ (కీపర్), శ్రేయస్ అయ్యర్, రవీంద్ర జడేజా, మహ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, నితీష్ కుమార్ రెడ్డి, అర్షదీప్ సింగ్, యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్, ఆయుష్ బదోని.

## బెంగళూరు వరుసగా
# రెండో విజయం

మహిళల ప్రీమియర్ లీగ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వరుసగా రెండో విజయం నమోదు చేసింది. యూపీ వారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ 9 వికెట్ల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. యూపీ నిర్దేశించిన 144 పరుగుల లక్ష్యాన్ని ఆర్సీబీ 12.1 ఓవర్లలో అలవోకగా ఛేదించింది. గ్రేస్ హారిస్ (85 పరుగులు; 40 బంతుల్లో) ధనాధన్ ఇన్నింగ్స్‌కు తోడు స్మృతి మంధాన (47లి పరుగులు) రాణించింది. యూపీ బౌలర్లలో షిఖా పాండేకు 1 వికెట్ దక్కింది. ఓ మోస్తారు ఛేదనలో ఆర్సీబీ దూకుడుగా ఆడింది. ముఖ్యంగా ఆర్సీబీ ఓపెనర్ గ్రేస్ (85 పరుగులు; 40 బంతుల్లో 10ఇ4, 5ఇ6) ధనాధన్ ఇన్నింగ్స్‌తో రఫ్ఫాడించింది. ముఖ్యంగా డాటిన్ వేసిన ఆరో ఓవర్‌లో హారిస్ చెలరేగింది. వరుసగా 4, 6, 4, 6, 6, 4 బాది 22 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసింది. ఆమెకు తోడుగా స్మృతి కూడా ఆకట్టుకుంది. ఈ ఇద్దరి జోరుకు ఆర్సీబీ 10 వికెట్ల తేడాతో నెగ్గేలా కనిపించింది. కానీ జట్టు స్కోర్ 137 పరుగుల వద్ద హారిస్ భారీ షాట్‌కు ప్రయత్నించి శిఖా బౌలింగ్‌లో ఔటైంది. ఆ తర్వాత రిచా ఘోష్ (4) మ్యాచ్ పూర్తి చేసింది. అంతకుముందు యూపీ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 143 పరుగులు చేసింది. దీప్తి శర్మ (45లి పరుగులు; 35 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్), డియాండ్రా డాటిన్ (40లి; 37 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. మెగ్ లానింగ్ (14 పరుగులు), ఫోబ్ లిచ్‌ఫీల్డ్ (20 పరుగులు), హర్లీన్ డియోల్ (11 పరుగులు) పరుగులు చేశారు. ఒక దశలో 7 ఓవర్లకు 39/1తో ఉన్న యూపీ తర్వాత ఎనిమిది బంతుల వ్యవధిలో 4 వికెట్లు కోల్పోయింది. దీంతో యూపీ 50 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో దీప్తి, డాటిన్ యూపీని ఆదుకున్నారు. ఈ జోడీ ఐదో వికెట్‌కు 70 బంతుల్లో 93 పరుగులు జోడించింది. ఆర్సీబీ బౌలర్లలో నాడైన్ డి క్లెర్క్, శ్రేయాంక పాటిల్ చెరో 2, లారెన్ బెల్ 1 వికెట్ దక్కించుకుంది. ఆర్సీబీకి ఇది వరుసగా రెండో విజయం కాగా, యూపీకి వరుసగా రెండో ఓటమి.



## రిటైర్మెంట్ ప్రకటించిన
# ఆస్ట్రేలియా కెప్టెన్ అలీసా హీలీ



ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్ అలీసా హీలీ తన రిటైర్మెంట్ ప్రకటించడం క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. భారత్‌తో జరగనున్న సిరీస్ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్-బై చెప్పబోతున్నట్లు ఆమె స్వయంగా వెల్లడించింది. ఆటపై ఉండాల్సిన పోటీతత్వం తగ్గిందని భావించడం వల్లే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు హీలీ పేర్కొంది. ఈ నిర్ణయాన్ని మంగళవారం జరిగిన ఓ పాడ్‌కాస్ట్‌లో తెలిపింది. ఫిబ్రవరి 15 నుంచి భారత్‌తో ప్రారంభమయ్యే సిరీస్ మ్యాచ్ ఆమెకు చివరిది. ఇందులోభాగంగా 3 టీ 20, 3 వన్డేలు, పెర్త్ వేదికగా 1 టెస్ట్ మ్యాచ్ ఆడనుంది. తన కెరీర్‌ను స్వదేశంలో భారత్ జట్టుపై ముగించడం ఆనందంగా ఉందని ఆమె ఆశాభావం వ్యక్తం చేసింది. "ఆస్ట్రేలియా తరఫున ఆడటం అంటే నాకు చాలా ఇష్టం. కానీ ఆటపై ముందు నుంచి ఉన్న పోటీ తత్వం ఇప్పుడు లేదు. అందుకే ఆట నుంచి రిటైర్ అవ్వాలని నిర్ణయించుకున్నాను. భారత్‌తో ఇక ముందు జరిగే టీ 20 మ్యాచ్‌లో నేను ఆడటంలేదు. కానీ స్వదేశంలో భారత్‌తో ఆఖరి సారిగా వన్డే ,టెస్ట్ మ్యాచ్‌లను ఆడే అవకాశం నాకు లభించినందుకు చాలా సంతోషంగా ఉంది" అని అలీసా హీలీ తెలిపారు. హీలీ తమ టీమ్ అందరినీ, వారితో కలిసి ఆడే ఆటను, అలానే జెర్సీని ఎంతో మిస్ అవుతానని తెలిపింది." నా జట్టుతో కలిసి ఆడే ఆట, చేసే అల్లరిని, నా గేమ్‌ను చాలా మిస్ అవుతాను. రిటైర్ అయిన తర్వాత నా దేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉండదు. చివరి సారిగా ఈ జెర్సీని ధరించి ఆడే అవకాశం లభించినందుకు నేను కృతజ్ఞురాలిని" అని హీలీ అన్నారు. తాను గత కొన్ని సంవత్సరాలుగా గాయాలతో పోరాడటం చేస్తున్నట్లు, అది మానసికంగా తీవ్ర ప్రభావం చూపిందని హీలీ చెప్పింది. "కొన్ని గాయాల కారణంగా, నేను కొన్నిసార్లు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. దాని కారణంగా ఆడేటప్పుడు శక్తి క్రమంగా తగ్గిపోయేది. ఈ క్రమంలో మళ్లీ పుంజుకోవడం కష్టంగా మారింది" అని తెలిపింది. వయసు పెరిగే కొద్దీ ఇంతకు ముందు ఉన్నంత పోటీ తత్వం తనలో లేదని క్రమంగా తగ్గుతుందని అమె అన్నారు. "నాలో మ్యాచ్ ఆడాలలన్న పోటీతత్వం ఉండేది. నేను పోటీపడాలనుకుంటాను, గెలవాలనుకుంటాను , మైదానంలో నన్ను నేను సవాల్ చేసుకోవాలనుకుంటాను. కానీ నాకు కొంచెం వయసు పెరిగే కొద్దీ, ఇంతకు ముందు ఉన్నంత పోటీ తత్వం నాలో లేదు. క్రమంగా తగ్గుతూ వస్తుంది" అని ఆమె స్పష్టం చేసింది. అలీసా హీలీ రిటైర్మెంట్ ప్రకటనపై క్రికెట్ ఆస్ట్రేలియా సీఈఓ టాడ్ గ్రీన్‌బర్గ్ స్పందించారు. మహిళా క్రికెట్ చరిత్రలో హీలీని అత్యుత్తమ క్రీడాకారిణిగా అభివర్ణించారు. "అలిస్సా ఈ ఆట చరిత్రలో అత్యుత్తమ క్రీడాకారిణులలో ఒకరు . తన 15 ఏళ్ల కెరీర్‌లో మైదానంలోనూ, బయట కూడా ఎంతో సహకారాన్ని అందించారు. ఆస్ట్రేలియన్ క్రికెట్ తరఫున, నేను అలిస్సాకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎంతో మందికి స్ఫూర్తినిచ్చి, తనతో పాటు ఆట తీరును కూడా మార్చింది" అని గ్రీన్‌బర్గ్ అన్నారు. గత పది సంవత్సరాలుగా మహిళా క్రికెట్‌లో ఆస్ట్రేలియా ఆధిపత్యంలో హీలీ కీలక పాత్ర పోషించింది.

TO-DAY TELANGANA
Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం



# వివాదంలో యశ్ టాక్సిస్

## మహిళా కమిషన్ నోటీసులు

కన్నడ స్టార్ నటుడు యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'టాక్సిక్' చిత్రం ప్రస్తుతం వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమా టీజర్‌ను ఇటీవల చిత్రబృందం విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా టీజర్‌లో అశ్లీలతతో పాటు అభ్యంతరకర సన్నివేశాలు ఎక్కువగా ఉన్నాయంటూ ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు కర్ణాటక రాష్ట్ర మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఆప్ రాష్ట్ర కార్యదర్శి ఉషా మోహన్ ఈ ఫిర్యాదులో పేర్కొంటూ.. టీజర్‌లోని దృశ్యాలు పిల్లల మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపేలా ఉన్నాయని, తక్షణమే ఈ టీజర్‌ను సామాజిక మాధ్యమాల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన మహిళా కమిషన్ వెంటనే రంగంలోకి దిగింది. టీజర్‌లోని అభ్యంతరకర దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సెన్సార్ బోర్డుకు లేఖ రాసింది. అంతేకాకుండా, దీనిపై పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని ఆదేశించింది. 'ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్' అనే ఉపశీర్షికతో రూపొందుతున్న ఈ చిత్ర గ్లింప్స్‌లో ఇంటిమేట్ సన్నివేశాలు ఎక్కువగా ఉండటంతో నెట్టింట పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. అయితే ఈ విమర్శలపై దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ కాస్త ఘాటుగానే స్పందించారు. ఒక మహిళా దర్శకురాలు అయ్యుండి ఇలాంటి సన్నివేశాలను ఎలా చిత్రీకరించారు అంటూ వస్తున్న కామెంట్లను చూసి తాను ఏమాత్రం ఆశ్చర్యపోవడం లేదని, ఆ విమర్శలను తాను చాలా తేలిగ్గా తీసుకుంటున్నానని ఆమె స్పష్టం చేశారు.




తమిళ నటి ఆ పార్వతి తిరువోతు ఓ సినిమా షూటింగ్ లో తనకు జరిగిన చేదు సంఘటన గురించి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. తమిళ్ లో ధనుష్ హీరోగా 2013లో మరియన్ అనే సినిమా వచ్చింది. భరత్ బాలా దర్శకత్వం వహించిన ఈ సినిమా అప్పట్లో సూపర్ హిట్ గా నిలిచింది. ఈ సినిమా షూటింగ్ గురించి మాట్లాడుతూ ' నేను తమిళంలో 'మరియన్' అనే సినిమాలో నటించాను.షూటింగ్ మొదటి రోజు షూటింగ్ లో హీరో ధనుష్ తో లవ్ సీన్ చేస్తున్నాను ఆ సీన్ లో నన్ను పూర్తిగా నీళ్లలో ముంచేశారు. వాళ్ళు నాపై నీళ్లు పోస్తున్నారు. సీన్ సరిగా రాలేదని మళ్ళీ మళ్ళీ నీళ్లు పోస్తూనే ఉన్నారు. అప్పడు చాలా ఇబ్బంది పడ్డాను. కానీ నా చుట్టూ ఎవరూ నన్ను జాగ్రత్తగా చూసుకోలేదు. ఒకానొక సమయంలో నేను వాళ్ళ దగ్గరికి తిరిగి వెళ్లి హోటల్ కి వెళ్లి బట్టలు మార్చుకుని వస్తాను కాస్త బ్రేక్ ఇవ్వండి అని చెప్పను. వాళ్ళు కాదు అది సాధ్యం కాదు అని అన్నారు. నాకు ఇంకా ఓపిక నశించి గట్టిగా అరుస్తూ ' నేను పీరియడ్స్ లో ఉన్నాను. నేను వెళ్లాలి అని అరిచాను. వాళ్ళు ఏమనుకుంటారోనని కూడా నేను అసలు ఆలోచించలేదు. అప్పడు సెట్ లో 50 మంది ఉన్నారు. వాళ్ళలో ముగ్గురు మాత్రమే అమ్మాయిలు. అవేవి పట్టించుకోకుండా నేను వెళ్ళిపోయానన్నారు. బట్టలు మార్చుకుందామన్న అదనంగా డ్రెస్ తెచ్చుకోక పోవడంతో ఇబ్బంది పడ్డానని వివరించారు.

---

# ఆనాటి ఘటన గుర్తు చేసుకున్న పార్వతి తిరువోతు


# బోల్డ్ మూవీ అన్న రజనీకాంత్... ఆనందంతో పొంగిపోయిన శివకార్తికేయన్

నటుడు శివకార్తికేయన్ నటించిన తాజా చిత్రం 'పరాశక్తి'పై అగ్ర తారల నుంచి ప్రశంసల వెల్లువెత్తుతున్నాయి. సూపర్‌స్టార్ రజనీకాంత్, లోకనాయకుడు కమల్ హాసన్ ఈ సినిమాను ప్రత్యేకంగా అభినందించడం కోలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ఈ విషయాన్ని శివకార్తికేయన్ స్వయంగా మీడియా సమావేశంలో పంచుకున్నారు.మంగళవారం చిత్ర యూనిట్ ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో శివకార్తికేయన్ మాట్లాడుతూ.. "నా తలైవర్ రజనీకాంత్ సార్ నిన్న ఫోన్ చేసి సినిమా గురించి మాట్లాడారు. 'ఇది చాలా బోల్డ్ సినిమా. ముఖ్యంగా సెకండాఫ్ అద్భుతంగా ఉంది' అని మెచ్చుకున్నారు. నా నటనను కూడా ఆయన ప్రశంసించడం చాలా సంతోషాన్నిచ్చింది" అని తెలిపారు.అంతేకాకుండా, కమల్ హాసన్ కూడా సినిమా చూసి చిత్ర బృందాన్ని అభినందించారని శివకార్తికేయన్ వివరించారు. "కమల్ సార్ నుంచి ప్రశంసలు అందుకోవడం అంత సులభం కాదు. ఆయన నాతో ఐదు నిమిషాల పాటు సినిమా గురించి మాట్లాడారు. ఇది నాకు దక్కిన పెద్ద గౌరవం" అని ఆనందం వ్యక్తం చేశారు.సుధా కొంగర దర్శకత్వం వహించిన 'పరాశక్తి' చిత్రం, 1960లలో తమిళనాడులో జరిగిన హిందీ వ్యతిరేక ఉద్యమం నేపథ్యంలో తెరకెక్కింది. శివకార్తికేయన్‌కు ఇది 25వ చిత్రం కావడం విశేషం. ఆయన సరసన శ్రీలీల హీరోయిన్‌గా నటించగా, అథర్వ కీలక పాత్ర పోషించారు. జి.వి. ప్రకాశ్ సంగీతం అందించిన ఈ సినిమా జనవరి 10న పొంగల్ కానుకగా ప్రేక్షకుల ముందుకొచ్చింది.




# జపాన్‌లో పుష్ప-2 విడుదల

## జపాన్ చేరుకున్న హీరో అల్లు అర్జున్






ఇండియన్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన 'పుష్పరాజ్' ఇప్పుడు జపాన్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యాడు. జనవరి 16న జపాన్‌లో 'పుష్ప 2: ది రూల్' భారీ స్థాయిలో విడుదల కానున్న నేపథ్యంలో, ఈ చిత్ర ప్రమోషన్ల కోసం బన్నీ స్వయంగా రంగంలోకి దిగారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన కుటుంబంతో కలిసి జపాన్ రాజధాని టోక్యోకు చేరుకున్నారు. సోమవారం హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో భార్య స్నేహా రెడ్డి, పిల్లలు అయాన్, అర్హలతో కలిసి కనిపించిన బన్నీ టోక్యో చేరుకున్నట్లు తెలుస్తుంది. టోక్యోలోని తన హోటల్ గది నుంచి నగర అందాలను చూపిస్తూ అల్లు అర్జున్ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటో ప్రస్తుతం వైరల్ అవుతోంది.సినిమా విషయానికి వస్తే.. జపాన్ పంపిణీ సంస్థలు 'గీక్ పిక్చర్స్', 'షోచికూ' సంయుక్తంగా ఈ చిత్రాన్ని అక్కడ విడుదల చేస్తున్నాయి. జపాన్ ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యేలా ఈ సినిమాను అక్కడ 'పుష్ప కున్రిన్' అనే టైటిల్‌తో విడుదల చేస్తున్నారు. సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో రష్మిక మందన్న 'జాతర' ఎపిసోడ్ మరియు ఫహాద్ ఫాసిల్ పవర్‌ఫుల్ పర్ఫార్మెన్స్ జపాన్ ఆడియన్స్‌ను కూడా మెప్పిస్తాయని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది. దేవిశ్రీ ప్రసాద్ అందించిన పాటలు ఇప్పటికే గ్లోబల్ వైడ్ వైరల్ అయ్యాయి. భారత్‌లో ఐదు భాషల్లో విడుదలైన 'పుష్ప 2', ఇప్పటికే సంచలన వసూళ్లతో 'ఇండస్ట్రీ హిట్'గా నిలిచింది. ఇప్పుడు జపాన్ మార్కెట్‌ను కూడా కొల్లగొట్టడం ద్వారా ఇండియన్ సినిమా ఖ్యాతిని మరింత పెంచాలని మైత్రీ మూవీ మేకర్స్ ఎ÷–లాన్ చేస్తున్నారు.



# క్లైమాక్స్ లో పెద్ది.. ఫస్ట్ హాఫ్ కట్ రెడీగా!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథనాయకుడిగా బుచ్చిబాబు దర్శకత్వంలో –పెద్ది– తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే.ఆర్సీ 16వ చిత్రంగా ప్రేక్షకుల ముందుకొస్తుంది. అన్ని పనులు పూర్తి చేసి పాన్ ఇండియాలో మార్చి 27న ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రిలీజ్ తేదీ విషయంలో టీమ్ ఎక్కడా రాజీ పడటం లేదు. ఎట్టి పరిస్థితుల్లో చెప్పిన తేదికే చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని బుచ్చిబాబు అండ్ కో పని చేస్తుంది. ఇప్పటికే షూటింగ్ దాదాపు ముగింపు దశకు చేరుకుంది. లిరికల్స్ సింగిల్స్ రూపంలో ప్రచారం కూడా మొదలు పెట్టారు.

తొలి లిరికల్ –చికిరి చికిరి– పాట ఏ రేంజ్ లో కనెక్ట్ అయిందో చెప్పాల్సిన పనిలేదు. అన్ని పాటల రికార్డులను –చికిరి చికిరి– తిరగరాసింది. మోస్ట్ లవ్ బుల్ సాంగ్ గా నెట్టింట ట్రెండింగ్ లో నిలిచింది. రెహమాన్ ఈజ్ బ్యాక్ అనిపించిన సాంగ్ ఇది. చాలా కాలం తర్వాత రెహమాన్ తెలుగు సినిమాకు పనిచేయడం ...తొలి సాంగ్ సక్సెస్ అవ్వడంతో అతడు అంతే సంతోషంగా ఉన్నాడు. తర్వాత రిలీజ్ అయ్యే పాటలు ఎలా ఉంటాయి? అని శ్రోతల్లో ఆసక్తి పెరిగిపోతుంది. ఈనేపథ్యంలో తాజాగా షూటింగ్ అప్ డేట్ కూడా వచ్చేసింది.బ్యాలెన్స్ షూటింగ్ చకాచకా పూర్తి చేస్తున్నారు. దీనిలో భాగంగా క్లైమాక్స్ షూట్ హైదరాబాద్ లో ప్రారంభమైంది. ఓ భారీ సెట్ లో చరణ్ సహా ప్రధాన పాత్రలపై కీలక సన్నివేశాలతో పాటు, యాక్షన్ ఎపిసోడ్స్ ను చిత్రీకరిస్తున్నారు. సినిమాకు ఈ సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని టీమ్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే ప్రథమార్ధం కట్ మొత్తం సిద్దమైందని నిర్మాణ వర్గాల నుంచి అందుతోన్న సమాచారం. అందులో మరేవ్వరు క్రాస్ చెక్ చేయాల్సిన పని కూడా లేదు. అంత కాన్ఫిడెంట్ గా బుచ్చిబాబు ప్రథమార్ధం రెడీ చేసి పెట్టాడు.అలాగే సెకాండాఫ్ కి సంబంధించిన నిర్మాణ పనులు కూడా అంతే వేగంగా జరుగుతున్నాయి.

# మనశంకరవరప్రసాద్... తొలిరోజు 84 కోట్లు వసూళ్లు

'పండగకు వస్తున్నాం.. హిట్ కొడుతున్నాం..' అంటూ సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకువచ్చి సందడి చేశారు చిరంజీవి. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన 'మన శంకరవరప్రసాద్ గారు' జనవరి 12న విడుదలైంది. ప్రీమియర్స్ నుంచే ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు హిట్ టాక్ రావడంతో మొదటిరోజు వసూళ్లపై అందరిలోను ఆసక్తి నెలకొంది. తాజాగా ఆ వివరాలను నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ప్రీమియర్స్‌తో కలిపి మొదటి రోజు ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.84 కోట్లు వసూలుచేసినట్లు వెల్లడించింది. 'మన శంకరవరప్రసాద్ గారు' బాక్సాఫీస్‌ను బద్దలు కొట్టేశారంటూ పోస్టర్‌ను పంచుకుంది. చిరంజీవి సరసన నయనతార నటించిన ఈ సినిమాలో వెంకటేశ్ అతిథి పాత్రలో సందడి చేశారు.

